# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

03

గురువారం
15.01.2026


## కొత్త పల్లి గ్రామని నూతన గ్రామ పంచాయతీగాఏర్పాటు చేయాలి

**నీలగిరి వార్త నారాయణఖేడ్ జనవరి 14 :**

నారాయణఖేడ్ మండల పరిధిలోనీ కొత్త పల్లి గ్రామని నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని కొత్త పల్లి గ్రామస్తులు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పి. సంజీవ రెడ్డి కి బుధవారం వినతి పత్రం అందచేశారు .నారాయణఖేడ్ మండలంలోని కొత్తపల్లి గ్రామ వాసులు తమ గ్రామ సమస్యలు త్రాగునీటి మరియు రోడ్డు గురించి మరియు ఐమాక్స్ లైట్ మరియు ఖంజీపూర్ గ్రామపంచాయతీ నుండి మా గ్రామాన్ని వేరు చేసి కొత్త గ్రామపంచాయతీ ఏర్పాటుగురించి సమస్యలు వివరించడం జరిగింది దీనికి నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ రోడ్డు ఏర్పాటు చేయుటకు, మరియు బోరు శాంక్షన్ చేసి తాగునీటి సమస్య తీర్చుతానని మరియు ఐమాక్స్ లైట్ ఏర్పాటు చేయిస్తానని మరియు ప్రత్యేక గ్రామపంచాయతీకి తనవంతు కృషి చేస్తానని స్థానిక శాసనసభ్యులు డా" పట్లోళ్ల సంజీవరెడ్డి సానుకూలంగా స్పందించారు . ఈ కార్యక్రమంలో కొత్త పల్లి గ్రామ పెద్దలు ,మరియు కాంజిపూర్ గ్రామ సర్పంచ్ ,మరియు గ్రామ నాయకులు పెద్దలు పాల్గొనడం జరిగింది.



## విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం

- ముస్లిం యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి అండ

**నీలగిరి వార్త నారాయణఖేడ్, జనవరి 14:**

నారాయణఖేడ్ పట్టణానికి చెందిన మొహమ్మద్ షాకిర్ విద్యుత్ ప్రమాదానికి గురై మృతి చెందిన ఘటనలో, ఆయన కుటుంబానికి ముస్లిం యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా కమిటీ బాధ్యులు మాట్లాడుతూ, తండ్రి మరణానంతరం తల్లిని చూసుకుంటూ జీవనం సాగిస్తున్న మొహమ్మద్ షాకిర్ విద్యుత్ ఘాతంతో మృతి చెందడం వల్ల కుటుంబం పూర్తిగా ఆధారాన్ని కోల్పోయిందన్నారు. ఇంటి పెద్ద దిక్కు కోల్పోయిన ఈ కుటుంబ పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని పేర్కొన్నారు. మృతుని కుటుంబానికి ముస్లిం యాక్షన్ కమిటీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని వారు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ ముస్లిం యాక్షన్ కమిటీ అధ్యక్షులు మైనోద్దీన్ ఖురేషి, ఉపాధ్యక్షులు సయ్యద్ యునూస్, ప్రధాన కార్యదర్శి వహీద్ తహేర్, సహ కార్యదర్శి అబ్దుల్ సుబూర్‌తో పాటు సభ్యులు యూసుఫ్ ఖురేషి, సయ్యద్ నుమాన్, అజీమ్, గౌస్ చిస్తీ, షరీఫ్ ఖురేషి, మజర్ ఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



### సమ్మక్క సారలమ్మ మహా జాతరకు

## సర్వం సంసిద్ధం

- మేడారంలో తుది దశకు చేరుకున్న ఏర్పాట్లు

**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**

తల్లుల దర్శనానికి వచ్చే భక్తులకు ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు ఈ సారి సుమారు మూడు కోట్ల మంది భక్తులు వస్తారనే అంచనాజాతర కోసం విధుల్లో మొత్తం 21 శాఖలకు చెందిన 42,027 మంది అధికారులు, సిబ్బంది అదనంగా 2 వేల మంది ఆదివాసీ యువత వాలంటీర్ల సేవలు



## మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసినది

- కామారెడ్డి పట్టణ వైశ్య సంఘం అధ్యక్షుడు మొగిలిపల్లి భూమేష్ గుప్తా.

**నీలగిరి వార్త కామారెడ్డి జిల్లా ప్రతినిధి.**

బిజెపి సీనియర్ నాయకులు ప్రముఖ సేవాతత్పరులు కామారెడ్డి పట్టణ వైశ్య సంఘం అధ్యక్షుడు మొగిలిపల్లి భూమేష్ గుప్తా కామారెడ్డి పట్టణ వైశ్యులకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.



# కాంగ్రెస్ పాలన అనుక్షణం ఎమర్జెన్సీని గుర్తుచేస్తోంది

- జర్నలిస్టుల అరెస్ట్‌నుఖండించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- సంక్రాంతి పండుగవేళ పోలీసులు జర్నలిస్ట్ ల అక్రమఅరెస్ట్
- జర్నలిస్టులనువిడుదలచేసి
- చట్టపరమైన విచారణ జరపాలి

**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంక్రాంతి పండుగవేళ పోలీసులు ముగ్గురు జర్నలిస్టులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఖండించారు.తెలంగాణలో ఈ కాంగ్రెస్ పాలన అనుక్షణం ఎమర్జెన్సీని గుర్తుచేస్తోందని విమర్శించారు. తెలంగాణ డీజీపీ జర్నలిస్టులను నేరస్తులలా ట్రీట్ చేయడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన తన అధికారిక ఎక్స్ ఖాతాలో ట్వీట్ చేశారు.మీరు ముందుగా వారికి నోటీసులు జారీచేసి విచారణకు పిలువాల్సిందని కేటీఆర్ అన్నారు. రాత్రిపూట జర్నలిస్టుల ఇళ్లపై దాడిచేసి సబబు కాదని తప్పుపట్టారు. అరెస్ట్ చేసిన జర్నలిస్టులను తక్షణమే విడుదల చేయాలని తాను డిమాండ్ చేస్తున్నానన్నారు. వారిపై ఏమీ నాన్‌బెయిలబుల్ సెక్షన్‌ల కింద కేసులు నమోదు కాలేదని, అలాంటప్పుడు తెలంగాణ పోలీసులు జర్నలిస్టులను, వారి కుటుంబాలను ఎందుకు అర్ధరాత్రి అరెస్టులతో భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ప్రశ్నించారు.జర్నలిస్టులను వెంటనే విడుదల చేసి వారి విషయంలో చట్టపరంగా నడుచుకోవాలని తాను డీజీపీని కోరుతున్నానని కేటీఆర్ చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి, ఆ పార్టీకి నీచ నాయకత్వానికి అనుగుణంగా మురికి రాజకీయాలు చేయవద్దని ఆయన సూచించారు. అసలు ఈ విషయాన్ని లీక్ చేసింది ఎవరు..? మిస్టర్ 30 పర్సెంట్ సపోర్టు లేకుండా ప్రభుత్వ అనుకూల టీవీ ఛానెల్ ఈ అంశాన్ని ప్రసారం చేసిందని మీరు భావిస్తున్నారా..? అని ప్రశ్నించారు.

# జర్నలిస్టుల అరెస్టులపై దుమారం

## సొంత పార్టీపై జగ్గారెడ్డి అసహనం

- జర్నలిస్టులపై చర్యలను వెంటనే ఆపాలన్న జగ్గారెడ్డి
- అరెస్టులు చేయకుండా జర్నలిస్ట్‌లకు
- నోటీసులు ఇస్తే బాగుండేది.
- జర్నలిస్టుల అరెస్టులపై ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఆగ్రహం



**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**

తెలంగాణలో ఓ మహిళా ఐఏఎస్‌ను కించ పరిచేలా ఆరోపణలు చేశారని, కథనాలు ప్రచారం చేశారని కొన్ని మీడియా సంస్థలు, యూట్యూబ్ ఛానెళ్లపై హైదరాబాద్ సెంట్రల్ క్రైమ్ స్టేషన్‌లో ( సీసీఎస్) కేసు నమోదైంది.అంతేకాకుండా సీఎం రేవంత్ రెడ్డి ఫొటోలు అసభ్యకరంగా సోషల్ మీడియాలో పోస్టులో చేస్తున్నారని కేసు నమోదైంది. ఈ కేసులపై విచారణ చేపట్టడానికి హైదరాబాద్ సీపీ సజ్జనార్ నేతృత్వంలో 8 మందితో కూడిన ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేసింది ప్రభుత్వం. ఈ కేసుల్లో దర్యాప్తు ముమ్మరం చేసిన సిట్ అధికారులు మంగళవారం అర్ధరాత్రి పలువురు జర్నలిస్టులను అరెస్ట్ చేశారు. దీంతో తెలంగాణ రాజకీయాల్లో దుమారం చెలరేగింది. ప్రభుత్వం తీరుపై కాంగ్రెస్ సీనియర్ నేత, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అసహనం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ కూడా మండిపడింది.

**జర్నలిస్టులపై చర్యలను వెంటనే ఆపాలన్న జగ్గారెడ్డి**

జర్నలిస్టులపై చర్యలను వెంటనే ఆపాలని జగ్గారెడ్డి సీపీ సజ్జనార్, డీజీపీ శివధర్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం మీడియాతో మాట్లాడిన ఆయన.. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వ్యక్తిత్వాన్ని దెబ్బతీస్తూ మీడియాలో వచ్చిన అసత్య కథనాలను ఇప్పటికే ఖండించినట్లు తెలిపారు. వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీస్తూ నాయకులు.. అధికారులపై మీడియాలో ఇష్టానుసారంగా కథనాలను ప్రసారం చేయడం మంచి సంప్రదాయం కాదని చెప్పారు. అయితే మీడియా అనుసరించే కొన్ని చర్యలు.. నాయకులు, అధికారులు సహా ఎవరికైనా ఇబ్బందేనని చెప్పారు. ఇలాంటి వాటిని అందరూ ఖండించాల్సిందేనని అన్నారు. అయితే ఈ కథనాలకు సంబంధించి జర్నలిస్ట్‌లను అర్ధరాత్రి అరెస్ట్ చేయడం మంచిది కాదని జగ్గారెడ్డి చెప్పారు.

**అరెస్టులు చేయకుండా జర్నలిస్ట్‌లకునోటీసులు ఇస్తే బాగుండేది.**

అరెస్టులు చేయకుండా జర్నలిస్ట్‌లకు నోటీసులు ఇచ్చి వారి వివరణ తీసుకుంటే బాగుండేదని జగ్గారెడ్డి అభిప్రాయపడ్డారు. ఇలా జర్నలిస్ట్‌లను అర్ధరాత్రి అరెస్ట్ చేయడం వల్ల.. వారు భయాందోళనలకు గురయ్యే అవకాశం ఉందని అన్నారు. వారి అరెస్ట్ వల్ల రాష్ట్రంలో ఒక యుద్ధ వాతావరణం ఏర్పడే ప్రమాదం ఉందని చెప్పారు. ఇలా జరగడం కాంగ్రెస్ పార్టీకి, ప్రభుత్వానికి మంచిది కాదని అభిప్రాయ పడ్డారు. జర్నలిస్ట్‌ల అరెస్ట్‌లను వెంటనే ఆపాలన్న ఆయన.. ఈ విషయాన్ని సిట్ బృందం, డీజీపీ పరిగణలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**జర్నలిస్టుల అరెస్టులపై ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఆగ్రహం**

జర్నలిస్టుల అరెస్టులపై ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఆగ్రహం వ్యక్తం చేసింది. అరెస్టు చేసిన జర్నలిస్టులను వెంటనే విడుదల చేయాలని మాజీ మంత్రి హరీష్ రావు డిమాండ్ చేశారు. ఈ విషయంపై డీజీపీతో ఆయన మాట్లాడారు. పండుగ వేళ, కోర్టు సెలవులు ఉన్న సమయంలో, ఎయిర్‌పోర్టులో జర్నలిస్టును అరెస్ట్ చేయడాన్ని తప్పుపట్టారు. జర్నలిస్టులు ఎమైనా టెర్రరిస్టులా అని ప్రశ్నించారు. అర్ధరాత్రి జర్నలిస్టుల ఇండ్లకు వెళ్లి అరెస్ట్ చేయడం ఏంటని నిలదీశారు. కాగా, ఇక రాష్ట్రంలో ఎమర్జెన్సీ పాలన నడుస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# రేవంత్ ది అజ్ఞానమా?అహంకారమా?

## బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్

- ట్రాఫిక్ చలాన్ల సొమ్ము పోలీస్‌వాళ్ల అకౌంట్లోకి వెళ్లేలా చర్యలేమిటి?
- చలాన్లు వేసేముందు రేవంత్‌రోడ్ల మీద ఉన్న గుంతలను పూడ్చాలి

**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**

సీఎం రేవంత్ రెడ్డికి కనీస రాజ్యాంగ స్ఫూర్తి, అవగాహన లేదని, ట్రాఫిక్ చలాన్ల సొమ్ము నేరుగా పోలీస్‌వాళ్ల అకౌంట్లోకి వెళ్లేలా చర్యలు తీసుకోవాలని చెప్పడమేంటని బీఆర్ఎస్ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్అన్నారురేవంత్‌ది అజ్ఞానమా? అహంకారమా? అని ప్రశ్నించారు.రాష్ట్రంలోవిచ్చలవిడి గా అవినీతి, దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు.ఈ మేరకు తెలంగాణభవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు. గ్రూప్-1 పరీక్షలను అక్రమంగా నిర్వహించి విద్యార్థుల జీవితాలను బలి చేశారని ఆరోపించారు. చలాన్లు వేసేముందు రేవంత్‌రోడ్ల మీద ఉన్న గుంతలను పూడ్చాలని సూచించారు. సీఎం నోటి నుంచి ఒక్క పదం వచ్చినా దానికి చట్టబద్ధత ఉంటుందని, లేదంటే ప్రభుత్వం జోకర్‌గా మిగిలిపోతుందన్నారు. రేవంత్‌దేశానికి రాజు అనుకుంటున్నారా అని ప్రశ్నించారు.





# తెలంగాణలో రాజకీయంగా మరో సంచలన పరిణామం?






## ఈ అరెస్టులకు కారణం ఏమిటి?

## - ఎందుకీ అరెస్టులు?

## - ముగ్గురు జర్నలిస్టులు అరెస్ట్ మహిళా ఐఎస్ పై కథనమే సమస్యా?

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

తెలంగాణలో రాజకీయంగా మరో సంచలన పరిణామం చోటుచేసుకుంది. ప్రముఖ తెలుగు న్యూస్ ఛానల్ ఎన్టీవీ సీనియర్ జర్నలిస్ట్, ఇన్‌పుట్ ఎడిటర్ దొంతు రమేష్‌ను హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌లో పోలీసులు అరెస్టు చేశారు. కుటుంబ సభ్యులతో కలిసి బ్యాంకాక్ విమానంలో విదేశీ విహారయాత్రకు వెళుతుండగా ఆయనను సీఎస్ఎస్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అదే కేసులో ఎన్టీవీకి చెందిన మరో ఇద్దరు రిపోర్టర్లైన పరిపూర్ణాచారి, సుధీర్‌లను కూడా పోలీసులు అరెస్టు చేశారు. ఈ ముగ్గురినీ నేడు మెజిస్ట్రేట్ ముందు హాజరుపరిచే అవకాశం ఉంది. ఛానల్ యజమాన్యం నరేంద్ర చౌదరి, సీఈవో రాజశేఖర్ అజ్ఞాతంలో ఉన్నట్టు అనధికారిక సమాచారం.

**ఈ అరెస్టులకు కారణం ఏమిటి? ఎందుకీ అరెస్టులు?**

ఈ అరెస్టులకు కారణం ఎన్టీవీ ఇటీవల ప్రసారం చేసిన ఒక వార్తా కథనం. జనవరి 8వ తేదీన ఎన్టీవీలో ప్రసారమైన కథనంలో రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఒక మహిళా ఐఏఎస్ అధికారిణి మధ్య అక్రమ సంబంధం ఉందని ఆరోపిస్తూ వ్యక్తిత్వ హననం చేసేలా దుష్ప్రచారం చేశారు. ఈ కథనం మహిళా అధికారిణి ప్రతిష్ఠను దిగజార్చే విధంగా ఉందనీ, తప్పుడు సమాచారంతో ప్రజలను తప్పుదారి పట్టించిందని ఆరోపణలు వచ్చాయి. దీనిపై ఐఏఎస్ అసోసియేషన్ క్రిమినల్ కంప్లైంట్ దాఖలు చేసింది. జనవరి 10న కంప్లైంట్ ఆధారంగా సెంట్రల్ క్రైమ్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదైంది.

# భూ భారతి స్కామ్‌లోఅధికారుల పాత్ర?దర్యాప్తుముమ్మరం

## - యాదాద్రిజిల్లాలో చోటుచేసుకున్న - భూభారతి చలాన్ల దుర్వినియోగం

## - అక్రమలావాదేవీల్లోభూభారతి - పోర్టల్ తో భారీస్థాయిఅవకతవకలు

## - ఈస్కామ్‌లోఎంతమంది పాత్రధారులు ఎంతమేర నష్టంజరిగింది?




ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త

యాదాద్రి జిల్లాలో చోటుచేసుకున్న భూ భారతి చలాన్ల దుర్వినియోగం కేసులో అధికారుల పాత్రపై పోలీసులు లోతుగా దర్యాప్తు చేపట్టారు. కోట్ల రూపాయల విలువైన భూములకు లక్షల్లో స్టాంప్ డ్యూటీ చెల్లించాల్సి ఉండగా, కేవలం రూ.40 నుంచి రూ.50 మాత్రమే చలాన్ కట్టి, మిగతా సొమ్మును అక్రమంగా కాజేశారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.




**అక్రమ లావాదేవీల్లో భూభారతి పోర్టల్ తో భారీస్థాయిఅవకతవకలు**

ఈ అక్రమ లావాదేవీల్లో భూ భారతి పోర్టల్‌ను ఉపయోగించి భారీ స్థాయిలో అవకతవకలు జరిగినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ఈ వ్యవహారంలో కొందరు అధికారుల సహకారం లేకుండా ఇంత పెద్ద మోసం జరగదనే కోణంలో పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. ఈ భాగోతం వెలుగులోకి రావడంతో అప్రమత్తమైన ప్రభుత్వం భూభారతి పోర్టల్‌లోని ఇంటర్‌ఫేస్ వ్యవస్థను మరింత బలోపేతం చేసింది. భవిష్యత్తులో ఇలాంటి అక్రమాలకు అవకాశం లేకుండా సాంకేతిక మార్పులు తీసుకువచ్చినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఈ స్కామ్‌లో ఇంకా ఎంతమంది పాత్రధారులు ఉన్నారు? ఎంత మేర నష్టం జరిగింది? అన్న అంశాలపై పూర్తి వివరాలు దర్యాప్తు అనంతరం వెలుగులోకి వచ్చే అవకాశం

# "భారతరత్న" మజీ ప్రధాని స్వర్గీయ పి.వి.నరసింహారావు స్వస్థలం వంగర గ్రామంలోశత సంవత్సర వసంతం వీరభద్ర రథోత్సవం

భీమదేవరపల్లి నీలగిరి వార్త న్యూస్ ప్రతినిధి జనవరి 14): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం

భారతరత్న మాజీ ప్రధాని స్వర్గీయ పి.వి. స్వస్థలం వంగరలో శ్రీ వీరభద్ర రథోత్సవం గురువారంనాడు అంగరంగ వైభవంగా వంగర నుండి కొత్తకొండ దేవస్థానం వరకు ఎడ్లబండ్ల రథయాత్ర ప్రతి సంవత్సరం కొత్తకొండ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల భాగంగా సంక్రాంతి పర్వదిన సందర్భంగారేపు మధ్యాహ్నం శివసత్తుల పూనకాలు,యాదవ డోలు విన్యాసాలు,మదిగల డప్పుల స్టెప్పులు, మహిళల కోలాటాల మధ్య వైభవంగా రథయాత్ర ప్రారంభమవుతుందని అదేవిధంగా శతాధిక రథోత్సవం కార్యక్రమాన్ని పాములపర్తి వెంకట రంగారావు వందల ఎకరాల భూస్వామిఒక్క కుమార్తె మరియు వారసుడు సంతతి కలగకపోవడంతో ఆయన భార్య రత్తమ్మ పిల్లల కొరకు ఎన్నో దేవుళ్లను కొలిచింది అందులో ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం కొత్తకొండ వీరభద్ర స్వామి ఇలవేల్పుగా కొలువగా కోరినకోరికలు తీర్చే కోరమీసాల సామి కొత్తకొండ వీరభద్రుడు ఒ?సంతాన ప్రాప్తి కలగడంతో పెంపకానికి మగ బిడ్డ దొరికినా ప్రతియేటా కొత్తకొండ జాతర బ్రహ్మోత్సవాల రోజున ప్రతి ఏటా వంగర నుండి కొత్తకొండ వరకు రథోత్సవం నిర్వహిస్తానని పివి కుటుంబానికి చెందిన పాములపర్తి సీతారామారావు పెద్ద కుమారుడు పి.వి.నరసింహారావు గారిని దత్తత ఇవ్వాలని కోరగా పి.వి.తల్లి రుక్కమ్మ తన పెద్ద కుమారున్ని దత్తత ఇవ్వడానికి తొలుత నిరాకరించినా పెద్దల సూచన మేరకు రక్కమ్మ సీతారామారావు దంపతులు అతి కష్టం మీద దత్తత ఇచ్చారు. కొత్తకొండ వీరభద్రని చలువ వల్ల దాయాదుల కుటుంబం నుండి పి.వి. నరసింహారావు దత్తత పొందామని భావించిన పాములపర్తి రంగారావు రత్తమ్మలు ఈ రథోత్సవాన్ని నడిపారని పూర్వీకులు చెబుతారు. 1926 లో ప్రారంభమై రథోత్సవం నేటికి కూడా వీరభద్ర రథోత్సవాన్ని పి.వి.వంశస్థులు క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారు. పి.వి.గారు తన పెద్ద కుమారుడికి దత్తత తండ్రి పాముల పర్తి రంగారావు అని పేరు పెట్టడం ద్వార దత్తత తల్లిదండ్రుల రుణం తీర్చుకున్నారు. గతంలో స్వర్గీయ పి.వి.నరసింహారావు, తదనంతరం ఆయన రెండో కుమారుడు స్వర్గీయ రాజేశ్వరరావు ఆయన మరణానంతరం అయన కుమారుడు రాఘవేంద్ర కాశ్యప్ ప్రస్తుతం పి.వి.చిన్నకుమారుడు పి.వి.గ్లోబల్ ఫౌండేషన్ చేర్మన్ పి.వి. ప్రభాకర్ రావు రథోత్సవానికి పూర్తి భాధ్యతలు తీసుకుంటూ

**ఈ రథం మూడు అంతస్తులగా,పూర్తి చేస్తూ.రథాన్ని లాగేందుకు ఆరు జతల ఎద్దులతో రథయాత్రను ప్రారంభిస్తారని ఈ యొక్క**

రథ చక్రాలను స్వర్గీయ కొల్ల మల్లారెడ్డి ,రాజారెడ్డి వంశస్తులు ఆచరణనేటికి కొనసాగించడం ఆనవాయితీగా వస్తుందనిఅయితే విద్యుత్ తీగల వల్ల ఒకే అంతస్తుకు కుదించారు. రథాన్ని లాగేందుకు రెండు జతల ఎద్దులు వాడుతున్నారు వాడడం జరుగుతుందని కొత్తకొండ జాతరలో బండ్ల తిరగడం ఒక ప్రధాన ఘట్టంవంగర వీరభద్ర రథోత్సవం



జరపడం గ్రామ ప్రజలకు ఎంతో సంతోషాన్ని వ్యక్తపరచడంతో సైదాపూర్, బొమ్మకల్,రాయికల్,రంగయ్యపల్లివంగర గ్రామాలకు చెందిన ప్రజలు బండ్ల రోజే జాతరకు పయనమయ్యేవారు జాతరకు వెళ్లేందుకుఆ బండ్లన్ని వంగరు చేరి రథోత్సవం ప్రారంభం కాగానే రథాన్ని అనుసరించేవి. వీరభద్రుడుకి మొక్కులుగా మంచి గుమ్మడి,బెల్లం, బియ్యాన్ని భక్తులు రథం ద్వార అందిస్తారు. దారి పొడవునా మంగళ దీపాలతో స్వాగతం పలకడం, రథాన్ని లాగే ఎద్దులకు జలాభిషేకం చేయడం ఆనవాయితీగా వస్తుంది. కొత్తకొండ చేరే రథం పరిక్రమణ తరువాత రాత్రి అక్కడే వుండి తెల్లవారి వంగరకు తిరుగు ప్రయాణం అవుతుంది. వారం రోజలుగా రథాన్ని తయారు చేసే వడ్ల వెంకటేశ్వర్లు,శ్రీరామోజు మొండయ్య, సతీష్ రెడ్డి, లక్ష్మీ కాంత్,కాల్వ సురేశ్, మల్లయ్య,వెంకట రెడ్డి,బుచ్చిరెడ్డి,ఉప సర్పంచ్ రమేశ్,సుమన్ నల్లగోని సురేశ్, తిరుపతి రెడ్డి,సర్పంచ్ స్రుజన రమేశ్ వార్డు సభ్యులు అశోక్,సతీష్,మాజీ సర్పంచ్ రజిత గోపాలలిరథంబండి కార్యక్రమానికిపి.వి.సోదరుడు మనోహర్ రావు.. చిన్నన్నయ్య మాధవ రావు రథం బండి మీదనే కొత్తకొండ పోయేవాళ్లం..మా ఇలవేల్పు వెంకన్న వీరభద్రుడు మా కుటుంబానికి చెందిన చాలా శుభకార్యాలు వీరభద్ర సన్నిధిలో జరిగాయి. దీనిని శతాధిక రథోత్సవం వందేళ్లుగా మా అన్న పి.వి.కుటుంబం నిర్వహిస్తుంది. రథోత్సవం జయప్రదం చేస్తూ పి.వి.ప్రభాకర్ రావు,పి.వి.మదన్ మోహన్ రేపు శతాధిక రథం వీరభద్ర రథోత్సవం మద్యాహ్నం పన్నెండు గంటలకు పి.వి.మ్యూజియం ప్రాంగణంలో ప్రారంభమయ్యే ఈ వేడుక ప్రారంభమవుతుందని కొనసాగుతుంది. దీన్ని గ్రామ ప్రజలు జయప్రదం చేయాలని కోరారు. తరతరాలుగా వస్తున్న తమ వంశస్తులు ఆచారాన్ని కొనసాగిస్తున్నామని బావితరాలకు ఈ వేడుక విశిష్టత తెలియచేసేందు వంగరకు వచ్చి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# సంజీవపురం చింతల వెంకటేశ్వర స్వామి దర్శించుకున్న

## - బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి

నీలగిరి వార్త ప్రతినిధిషాద్ నగర్14/01/2026

కొందుర్గు మండలం వెంకిర్యాల గ్రామంలోని సంజీవపురం చింతల వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారిని దర్శించుకున్న బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భక్తుల చింతలు తీర్చే వెంకటేశ్వర స్వామిగా స్వయంభువై వెలసిన శ్రీవారు కోరిన వారికి కొంగు బంగారమై, భక్తుల కోర్కెలను శ్రద్ధగా ఆలకిస్తూ ఈ ప్రాంత ప్రజలకు సుఖశాంతులను కలుగచేస్తున్నారని అన్నారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులు ఆలయ కమిటీకి సహకరించి దేవాలయ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ రాఘవేందర్ గౌడ్, వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, సర్పంచులు జంగయ్య, సుందు రాములు, దామోదర్, కుమార్ నాయక్, నాయకులు గోవింద్, ఇస్నాతి శ్రీనివాస్, గుండేటి శివారెడ్డి, కాటంరాజు గౌడ్, క్యాత్రమోని రమేష్ ముదిరాజ్, కుడుముల బాలరాజ్, రంగన్న గౌడ్, దినేష్ రెడ్డి, రవి, చెన్నయ్య ముదిరాజ్, రాజా నరసింహారెడ్డి వివిధ గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# మల్కాపేట రామాలయంలో అంగరంగ వైభవంగా శ్రీ గోదా రంగనాయకుల కళ్యాణం

## - సతీ సమేతంగా హాజరైన బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు సునీల

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలోని మల్కపేట గ్రామంలో రామాలయం లో అంగరంగ వైభవంగా శ్రీ గోదా రంగనాయకుల కళ్యాణాన్ని తిలకించడానికి సతీ సమేతంగా హాజరైన బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు సునీల పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తజనం ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల అరెస్టు దారుణం

## - విచారణ జరిగే లోపే అరెస్టులు ఎందుకు- రేవంత్ రెడ్డిలో భయం నాటుకుందేమో- మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్,జనవరి14 నీలగిరి వార్త

తెలంగాణలో జర్నలిస్టుల అక్రమ అరెస్టుపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. ప్రజాస్వామ్యపు నాలుగో స్తంభమైన జర్నలిజం పట్ల, జర్నలిస్టుల పట్ల తెలంగాణ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అనైతికమని తెలిపారు. ఓ న్యూస్ రిపోర్ట్ విషయంలో తలెత్తిన వివాదంపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన 8 మంది సభ్యుల స్పెషల్ ఇన్వెస్టిగేటివ్ టీమ్ ఇంకా విచారణ జరుపుతూనే ఉందని.. ఇంతలోపే రాష్ట్ర ప్రభుత్వం దూకుడుగా వ్యవహరించి, ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే జర్నలిస్టుల ఇళ్లపై దాడి చేసి, ఇంటి తలుపులు ధ్వంసం చేసి వారిని అరెస్టు చేయడం అత్యంత దురదృష్టకరమన్నారు. విచారణ పూర్తయ్యాక, తప్పొప్పులు పరిశీలించి చర్యలు తీసుకోవాలి. కానీ.. ఇలా ముందుగానే అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన సిట్ పై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నమ్మకం లేదా? లేక కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారా? అని నిలదీశారు. అక్రమంగా అరెస్టు చేసిన జర్నలిస్టులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నిష్పక్షపాతంగా సిట్‌తో విచారణ జరిపించాలి. అంతే తప్ప జర్నలిస్టులను బెదిరించే, భయపెట్టే చర్యలకు పాల్పడకూడదని డిమాండ్ చేశారు.

# శేరిలింగంపల్లి ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు

**- లచ్చగోని శ్రీకాంత్ యాదవ్**

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**



శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలందరికీ "సంక్రాంతి పండుగ సందర్భంగా మీ ఇంట సిరి, సంతోషాలు నిండాలని, మీ జీవితంలో అన్నింటా శుభం జరగాలని భోగి మొదలు, కనుమ పదిలంమీ ఇంట అందరికీ ఆనందాలు, శ్రేయస్సు కలగాలని , మంజా వాడకంలో జాగ్రత్తలు మంజా వాడటం వల్ల పక్షులు, జంతువులు, మనము అనే తేడా లేదు, అందరికీ ప్రమాదమే మంజా వాడితే పక్షుల గొంతు, తెగిపోతాయి. మంజా నైలాన్‌తో తయారవుతుంది, అది పర్యావరణానికి కూడా హానికరం. మంజా వాడకుండా, పత్తి తాడు లేదా సహజ పీచుతో తయారైన తాడు వాడండి. నా తోటి పాత్రికేయ మిత్రులకి,రాజకీయ నాయకులుకి, వ్యాపార వేత్తల కు నా హృదయపూర్వక సంక్రాంతి శుభాకాంక్షలు.

# సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసిన సామాజిక కార్యకర్త నీల రవీందర్

**నీలగిరి వార్త ప్రతినిధిషాద్**

**నగర్14/01/2026**



సంక్రాంతి (మకర సంక్రాంతి) అనేది సూర్యుడు ధనుస్సు రాశి నుండి మకర రాశిలోకి ప్రవేశించే రోజున జరుపుకునే ప్రధాన హిందూ పంట పండుగ, ఇది ఉత్తరాయణ పుణ్యకాల ప్రారంభాన్ని సూచిస్తుంది, సంప్రదాయాలు, పిండివంటలు (పొంగలి, నువ్వుల లడ్డూలు), భోగి మంటలు, గో పూజలు, గంగిరెద్దుల సందడి, కోడి పందాలు, బంధుమిత్రులతో సంతోషంగా గడపడం, ఇంటిని రంగవల్లులతో అలంకరించడం వంటి వాటితో తెలుగువారి ఇళ్లలో ఆనందోత్సాహాలతో జరుపుకుంటారు, ఇది చెడుపై మంచికి విజయానికి ప్రతీక అని ఒక ప్రకటనలో సామాజిక కార్యకర్త నీల రవీందర్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

# జె.పి.నగర్ రంగోలి (ముగ్గుల పోటీ) కార్యక్రమంలో రామ ప్రభు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

మియాపూర్ డివిజన్ జె.పి నగర్ లో ప్రజా నాయకులు అట్టే పల్లి రామ ప్రభు రంగోలి, ముగ్గుల పోటీల లో చీఫ్ గెస్ట్ గా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ పండుగ ఆనందాన్ని ప్రజల్లో పంచే ఉద్దేశంతో ముగ్గుల పోటీ నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొని తమ కళా ప్రతిభను ప్రదర్శించారు.పోటీలో ఉత్తమంగా ప్రతిభ కనబరిచిన వారికి మూడు ఉత్తమ బహుమతులురెండు ప్రోత్సాహక బహుమతులుప్రదానం చేయడం జరిగింది.అలాగే, ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలందరికీ బహుమతులు అందజేయడం ద్వారా వారి ఉత్సాహాన్ని మరింత పెంచారు.ఈ సందర్భంగా రామప్రభు మాట్లాడుతూ సంక్రాంతి వంటి పండుగలు ప్రజలను ఐక్యంగా నిలబెట్టడంతో పాటు మన సంప్రదాయాలను భావితరాలకు అందించే గొప్ప అవకాశమని తెలిపారు.ఈ రంగోలి కార్యక్రమంలో జె.పి. నగర్ కాలనీ మహిళలు పిల్లలు పెద్దలు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేసారు.



# ఘనంగా బోగి పండుగ వేడుకలు

**తాండూరు, జనవరి 14 నీలగిరి వార్త:**

బోగి పండుగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. చిన్న పిల్లలకు రేగి పండ్లను తల పోసి పండుగ వేడుకలు జరుపుకున్నారు. తాండూరు నియోజకవర్గం లోని తాండూరు, పెద్దేముల్, బషీరాబాద్, యాలాల మండలాల తోపాటు తాండూరు పట్టణంలో బోగి పండుగ వేడుకలు జరుపుకున్నారు.



# జాతీయ తెలుగు దినపత్రిక ప్రజా జ్యోతి నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**- ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలవాలి**

**- టి ఆర్ ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్**

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి జనవరి 14:**

ప్రజా గొంతుకగా 'జాతీయ తెలుగు దినపత్రిక నూతన సంవత్సర 2026 ప్రజా జ్యోతి క్యాలెండర్ ను మరియు తెలంగాణ రైతు రక్షణ సమితి వరంగల్ కరీంనగర్ జిల్లాల నూతన సంవత్సర క్యాలెండర్లను ఎల్కతుర్తి ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ఆవిష్కరించారు.
ఎల్కతుర్తి మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కూడలి వద్ద నిర్వహించిన జాతీయ తెలుగు దినపత్రిక నూతన సంవత్సర 2026వ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం భాస్కర్ మాట్లాడుతూ, ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తూ సమస్యలను పరిష్కరించడంలో ప్రజా జ్యోతి వార్త పత్రిక ముందు వరసలో ఉందని అభినందించారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి పెద్ద ఎత్తున తీసుకు వెళ్లేందుకు జాతీయ తెలుగు దినపత్రిక ప్రజా జ్యోతి పత్రిక దోహదపడాలన్నారు. ప్రభుత్వ పథకాలు చిట్టచివరి లబ్ధిదారునికి చేరడమే ప్రభుత్వ లక్ష్యమని అందుకు పత్రికలు తమ వంతుగా కృషి చేయాలని తెలంగాణ రైతు రక్షణ సమితి హనుమకొండ ఉమ్మడి కరీంనగర్ జిల్లాల అధ్యక్షులు హింగే భాస్కర్ జాతీయ తెలుగు దినపత్రిక మండల ప్రజా జ్యోతి రిపోర్టర్ శ్రీ రామోజు సతీష్ చారి నీ అభినందించారు. మరియు ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షులు సాతురిచంద్రమౌళి మాట్లాడుతూ, రైతుల సమస్యలను నిరంతరం వెలుగులోకి తీసుకువచ్చే విధంగా తెలంగాణ రైతు రక్షణ సమితి పనిచేస్తోందని, ఆ లక్ష్యాలకు బలం ప్రజా సమస్యలపై నిర్భయంగా స్వరం వినిపిస్తోందని పేర్కొన్నారు.రైతు హక్కులు, గ్రామీణ అభివృద్ధి, సామాజిక న్యాయం వంటి



అంశాలను ప్రజల్లోకి చాటిచెప్పడంలో ఈ క్యాలెండర్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సాతూరి చంద్రమౌళి, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు శ్రీరామోజు సతీష్ చారి, చిర్ర ఉదయ చందర్, ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు కందుకూరి రాజన్న, ప్రెస్ క్లబ్ సహాయ కార్యదర్శి కొలిపాక శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యుడు నల్ల రాజిరెడ్డి, ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యుడు సుద్దాల జయప్రసాద్, ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యుడు బొంకూరి వంశీ, ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యుడు అనిల్, మరియు రైతు రక్షణ సమితి జిల్లా సహాయదారుడు సుకినే సుధాకర్ రావు, జిల్లా ఉపాధ్యక్షుడు హింగే రవీందర్, జిల్లా సహాయ కార్యదర్శి హంబీర్ శ్రీనివాస్, మండల అధ్యక్షుడు కొక్కు తిరుపతి, ప్రధాన కార్యదర్శి కోదాటి మాధవరావు, భాష బోయిన కుమార్ యాదవ్, గూడెల్లి రాములు, తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ స్మశాన వాటికకు భూమిపూజ

**- ఎంపీ నిధుల కింద రూ.10 లక్షలు మంజూరు**

**- ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్, ఎమ్మెల్యే డా. పట్లోళ్ల సంజీవరెడ్డి**

**నీలగిరి వార్త నారాయణఖేడ్, జనవరి 14 :**

నారాయణఖేడ్ పట్టణంలోని ముస్లిం మైనార్టీ స్మశాన వాటిక అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి తెలిపారు. బుధవారం పట్టణ పరిధిలోని ఐదు ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయనున్న మైనార్టీ స్మశాన వాటికకు ఎంపీ, ఎమ్మెల్యేలు కలిసి భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ మాట్లాడుతూ, ఎంపీ నిధుల కింద మైనార్టీ స్మశాన వాటిక చుట్టూ ప్రహరీ నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. మైనార్టీల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.15 కోట్ల చొప్పున నిధులు మంజూరు చేసిందని, ఈ నిధులను స్థానిక అభివృద్ధి పనులకు వినియోగించుకోవచ్చున్నారు.ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గంలో మైనార్టీలకు సంబంధించిన మౌలిక వసతుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. స్మశాన వాటిక వద్ద బోర్‌వెల్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. మైనార్టీ షాదీఖాన నిర్మాణానికి రూ.50 లక్షల ప్రతిపాదన పంపించామని తెలిపారు. మున్సిపాలిటీలో మురికి కాలువలు, సీసీ రోడ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, పట్టణంలో లింక్ రోడ్ల ఏర్పాటుతో పాటు రోడ్ల అభివృద్ధి జరుగుతోందన్నారు.పట్టణంలో నీటి ఎద్దడి నివారణకు అమృత్ 2.0 పథకం ద్వారా రూ.12 కోట్లు మంజూరు కాగా, అదనంగా రూ.2 కోట్లతో బోర్లు వేయడం ద్వారా నీటి సమస్యను తగ్గించామని తెలిపారు. రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకుని ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి పెండింగ్‌లో ఉన్న నూతన కనెక్షన్లు ఇచ్చామని, నాలుగు నూతన ట్రాన్స్‌ఫార్మర్లు, 200 విద్యుత్ స్తంభాలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఖేడ్‌లో సోలార్ విద్యుత్ ప్లాంట్ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ హయాంలో నియోజకవర్గంలో



జరుగుతున్న అభివృద్ధిని వివరించారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో 15 వార్డుల్లో కాంగ్రెస్ కౌన్సిలర్లను గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రోటోకాల్ కార్యదర్శి శ్రీనివాస్, మాజీ చైర్మన్, వైస్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కార్, దారం శంకర్, మాజీ కౌన్సిలర్లు వివేకానంద, హన్మాండ్లు, మైనార్టీ నాయకులు రషీద్, తహేర్ అలీ, మైనోద్దీన్ ఖురేషి, సుబుర్, బారి, వాజీద్, అజీమ్, గౌస్ చిస్తీ, యునుస్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, మైనార్టీ సంఘాల నాయకులు, అధికారులు, పెద్ద సంఖ్యలో స్థానికులు హాజరయ్యారు.

# శేరిలింగంపల్లి ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు

**- కాంగ్రెస్ సీనియర్ నాయకులు నూకల ప్రేమ్ కుమార్ యాదవ్..**

**మాదాపూర్ నీలగిరి వార్త:**

శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలందరికీ "సంక్రాంతి పండుగ సందర్భంగా మీ ఇంట సిరి, సంతోషాలు నిండాలని, మీ జీవితంలో అన్నింటా శుభం జరగాలని కోసం...భోగి మొదలు, కనుమ పదిలంమీ ఇంట అందరికీ ఆనందాలు, శ్రేయస్సు కలగాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు నూకల ప్రేమ్ కుమార్ యాదవ్. కోరారు..మంజా వాడకంలో జాగ్రత్తలు మంజా వాడటం వల్ల పక్షులు, జంతువులు, మనము అనే తేడా లేదు, అందరికీ ప్రమాదమే! - మంజా వాడితే పక్షుల గొంతు, తెగిపోతాయి. మంజా నైలాన్‌తో తయారవుతుంది, అది పర్యావరణానికి కూడా హానికరం. మంజా వాడకుండా, పత్తి తాడు లేదా సహజ పీచుతో తయారైన తాడు వాడండి. నా తోటి పత్రిక మిత్రులకి, రాజకీయ నాయకులుకి, వ్యాపారవేతలకు నా హృదయపూర్వక సంక్రాంతి శుభాకాంక్షలు.



# ఘనంగా శ్రీ సిద్దేశ్వర స్వామి, వడ్డే ఓబన్న ల జయంతి వేడుకలు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

.బుధవారం రోజు శేరిలింగంపల్లి నియోజక వర్గం మియాపూర్ డివిజన్ పరిధిలోని స్టాలిన్ నగర్ కాలనీలో వడ్డెర సంఘం ఆధ్వర్యంలో శ్రీ శివయోగి సిద్ధ రామేశ్వర స్వామి వారి 854 వ జయంతి వడ్డే ఓబన్న 219వ జయంతి లను పురస్కరించుకొని ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు మాట్లాడుతూ శ్రీ శివయోగి సిద్ధ రామేశ్వర స్వామివారి ఆశీర్వాదాలు భారతదేశంలో నివసిస్తున్న భారతీయుల అందరి పైన ఉండాలని ఆ స్వామివారి ఆశీర్వాదాలతో అందరూ సుఖ సంతోషాలతో సంతోషంగా ఉండాలని కోరుకున్నారు ఈ జయంతి కార్యక్రమంలో అఖిలభారత వడ్డెర సంఘం శేరిలింగంపల్లి అధ్యక్షులు ముద్దంగుల తిరుపతి. రంగారెడ్డి జిల్లా యూత్ అధ్యక్షులు రవి, రేపన్ హనుమంతు, పల్లపు మల్లేష్, తాయప్ప, శ్రీను, హనుమంతు, మారుతి, శ్రీకాంత్ ,హసేన్, ఉలుగయ్య, దస్తప్ప, లక్ష్మణ్, రమేష్ ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# మియాపూర్ డివిజన్ ఎం.ఎ నగర్ లో రంగోలి పాల్గొన్న రామ ప్రభు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**



మియాపూర్ డివిజన్ పరిధిలోని ఎం.ఎ నగర్‌లో నిర్వహించిన రంగోలి లో ప్రజానాయకుడు అట్టేపల్లి రామప్రభు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని, తమ సృజనాత్మకతను అందమైన ముగ్గుల రూపంలో ప్రదర్శించారు. మహిళలను ప్రోత్సహించడం, సంప్రదాయ కళలను పరిరక్షించడం, అలాగే కాలనీలో సామాజిక ఐక్యతను మరింత బలపరచడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా నిర్వహించారు.కార్యక్రమంలో ప్రతిభ చూపిన మహిళలకు మూడు బెస్ట్ ప్రైజులు, అలాగే రెండు కాంప్లిమెంటరీ ప్రైజులు అందజేయడం జరిగింది. అదేవిధంగా, కార్యక్రమంలో పాల్గొన్న మహిళలందరికీ చీరలు పంపిణీ చేయడం ద్వారా అట్టేపల్లి రామప్రభు మహిళల పట్ల తన అభిమానం, గౌరవాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా అట్టేపల్లి రామప్రభు మాట్లాడుతూ, మహిళలే సమాజానికి వెన్నెముక అని, వారి సంక్షేమం, సాంస్కృతిక కార్యక్రమాలు ఎం. ఎ నగర్ అభివృద్ధి కోసం తాము ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని తెలిపారు.ఎం.ఎ నగర్‌లో ప్రజలతో నిత్యం మమేకమై, ప్రజాసేవలో ముందుండే నాయకుడిగా అట్టేపల్లి రామప్రభు కార్యక్రమాలకు స్థానికుల నుంచి విశేష స్పందన లభించింది.ఈ కార్యక్రమానికి స్థానిక మహిళలు, కాలనీ వాసులు మియాపూర్ డివిజన్ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొని ఘనంగా జరుపుకున్నారు.

# దేవరకొండ లో ఘనంగా శ్రీ గోదా రంగనాదుల కళ్యాణ మహోత్సవం





**- కన్నుల పండుగగా శ్రీ గోదా రంగనాధుల కళ్యాణం**

**- ముఖ్యఅతిథిగా హాజరైన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్**

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని గరుడాద్రి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం శ్రీ గోదా రంగనాదుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా వేలాది భక్తులు హాజరుకాగా వేదమంత్రోత్సరణల లతో శ్రీ గోదా రంగనాధుల కళ్యాణం అత్యంత వేడుకగా కొనసాగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు ఆలంపల్లి నరసింహ, ప్రధాన కార్యదర్శి దొడ్డి అశోక్, కోశాధికారి సిరందాసు కృష్ణయ్య, ల పర్యవేక్షణలో దేవాలయం భక్తులతో కిట కిటలాడింది. ఈ సందర్భంగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ హాజరై మాట్లాడుతూ అత్యంత సుందరంగా దేవాలయాన్ని నిర్మింప చేసుకుందామని అందుకోసం ప్రభుత్వం నుండి నిధులను మంజూరు చేస్తున్నట్లు త తెలిపారు. దేవాలయాన్ని తాను మొట్టమొదట ప్రారంభం చేశానని పూర్తి చేసే భాగ్యం తనకు దక్కిందని తెలుపుతూ చేసేంత వరకు పూర్తిచేసి ముఖ్యమంత్రి చేతుల మీదుగా దేవాలయాన్ని ప్రారంభ చేస్తానని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సముద్రాల ధనంజయ , పున్న వెంకటేశ్వర్లు,పానుగంటి మల్లయ్య, వనపర్తి మురళి, బెజవాడ శేఖర్ , అనుబోలు శ్రీనివాస్ రెడ్డి, కుంచకూరి లక్ష్మణ్, దొడ్డి సుధాకర్, చీదెళ్ళ బెజవాడ నరేందర్, బొడిగ రవీందర్ గౌడ్, కర్నాటి పురుషోత్తం, ఇమ్మడి భద్రయ్య, దొడ్డి వెంకటేశ్వర్లు, కుంటల విజయ్ కుమార్, తాడిశెట్టి గిరిధర్, నీల బుచ్చయ్య, వాస నారాయణ, నక్క వెంకటేష్ యాదవ్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్. ఏ.ఎస్.రావు పోటి పరీక్షల్లో జయ విద్యార్థుల ప్రభంజనం

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

ప్రతిష్టాత్మకమైన డాక్టర్ ఏ.ఎస్.రావు 35 వ సైన్స్ టాలెంట్ సెర్చ్ పరీక్ష యందు జయ ఒలంపియాడ్ స్కూలు 9, 10వ తరగతి విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు సాధించడంతోపాటు మొత్తం 14 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించారు. డిసెంబర్ 2025, 28వ తేదిన నిర్వహించిన ఈ పరీక్షల్లో పదవ తరగతి నుండి వి వైష్ణవి 100% సాధించి రెండు తెలుగు రాష్ట్రాల నుండి మొదటి ర్యాంకు, 9వ తరగతి లో100% మొదటి ర్యాంకు సాధించారు. 9 వ తరగతిలో 21 ర్యాంకులు ప్రకటించగా అందులో 6 గురు జయ స్కూల్ విద్యార్థులు 10వ తరగతిలో 20 ర్యాంకుల ప్రకటించగా 8 మంది జయ స్కూల్ విద్యార్థులు సాధించడం జరిగింది. 9వ తరగతి నుండి వై .వీక్షణ స్టేట్ ఫస్ట్ ర్యాంక్, వి. జయసూర్య స్టేట్ 9వ ర్యాంక్, బొల్లం సాయి చరణ్ స్టేట్ 12వ ర్యాంక్, పి వైశాలి స్టేట్ 12వ ర్యాంక్, ఏ .లిఖిత రేణు స్టేట్ 17 ర్యాంక్, వి గౌతమ్ స్టేట్ 19వ ర్యాంక్ సాధించగా పదవ తరగతి నుండి వి.వైష్ణవి స్టేట్ ఒకటవ ర్యాంక్ డి.రిత్విక స్టేట్ ఆరో ర్యాంక్, ఆర్. రొమ్యానంద్ స్టేట్ 10 ర్యాంక్, కే. దేవి ప్రియ స్టేట్ 12వ ర్యాంక్, సిహెచ్.నంద వర్ధన్ రెడ్డి స్టేట్ 14 వ ర్యాంక్, డి శ్రీహర్ష స్టేట్ 15 ర్యాంక్, బి.




ప్రసన్న స్టేట్ 17వ ర్యాంక్, ఎం.ఆరాధ్య స్టేట్ 17వ ర్యాంకు సాధించారు. మొత్తం 41 ర్యాంకులలో 14 మంది జయ ఒలంపియాడ్ విద్యార్థులు ర్యాంకులు సాధించడం గర్వంగా ఉందని పాఠశాల కరస్పాండెంట్ వేణుగోపాల్ తెలిపారు. పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మలు పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఈ విజయానికి సహకరించిన ఉపాధ్యాయులను, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

# సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

**- ముగ్గుల పోటీలను ప్రారంభించిన సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు మండవ రామనరసయ్య**

**- సంక్రాంతి పండుగ మహిళా ముగ్గులు ప్రజాసంస్కృతికి ప్రతీక. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కామ్రేడ్ బుర్రి శ్రీరాములు"**

**- "సాంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవడమే నిజమైన సంక్రాంతి"సర్పంచ్ మండవ వెంకటాద్రి"**

**- "కలకోవ గ్రామ ప్రభుత్వ ఉద్యోగులను సన్మానించిన సర్పంచ్ మండవ వెంకటాద్రి"**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త::రి జనవరి 14**

మునగాల: మండల పరిధిలోనికలకోవ గ్రామంలో సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించడం జరిగింది, గ్రామీణ ప్రజల సాంప్రదాయ సంస్కృతి,మహిళల కళా నైపుణ్యాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో గ్రామసర్పంచ్ మండవ వెంకటాద్రి పాల్గొని మాట్లాడుతూ, ప్రజల సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడమే నిజమైన అభివృద్ధి అని అన్నారు. గ్రామీణ మహిళలు ముందుకు వచ్చి ఇలాంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం సామాజిక చైతన్యానికి నిదర్శనమని పేర్కొన్నారు.సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు గారు మాట్లాడుతూ, పండుగలు కేవలం ఆచారాలకు పరిమితం కాకుండా ప్రజల ఐక్యతను, సమానత్వాన్ని పెంపొందించే వేదికలుగా మారాలని అన్నారు,ప్రజలతో మమేకమై ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడే పార్టీగా సీపీఐ(ఎం) ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తుందని తెలిపారు. ముగ్గుల పోటీల్లో గ్రామ మహిళలు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు,ఈ కార్యక్రమం గ్రామ ప్రజల మద్దతుతో విజయవంతంగా ముగిసింది. సీపీఐ(ఎం) పార్టీ ప్రజా సంస్కృతిని,ప్రజా ఉద్యమాలను ముందుకు తీసుకెళ్లే దిశగా



చేస్తున్న ప్రయత్నాలకు ఈ కార్యక్రమం మరో ఉదాహరణగా నిలిచింది,కలకోవ ఉద్యోగ సంఘం అధ్యక్షులు అనంతు లక్ష్మణ్,ప్రధాన కార్యదర్శి బుర్రి ప్రవీణ్,కోశాధికారి,చిర్ర రాజు, గౌరవ సలహాదారులు, బుగ్గారపు రామ్మూర్తి, గౌరవ అధ్యక్షులు బుర్రి శ్రీనివాసరావు, పనస ఆదినారాయణ, గ్రామానికి సంబంధించిన ఉద్యోగులు ప్రజాసంఘాల నాయకులు మండవ చంద్రయ్య, సామాజిక కార్యకర్తలు పాత్రికేయ మిత్రుడు గ్రామస్తులు 1142 ముగ్గులు మహిళలు వేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు, ఈకార్యక్రమంలో సిపిఎం పార్టీ గ్రామశాఖ కార్యదర్శి సురభి వెంకటనారాయణ,శాఖ కార్యదర్శిలు సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శులు 1వ శాఖ మండవ శ్రీనివాస్, 2వశాఖ కాసాని ముత్తయ్య, 3వశాఖ పడిసిరి నరసింహారావు, సిపిఎం పార్టీ మహిళా సంఘంనాయకురాలు కుంభజడ వెంకటకోటమ్మ, పాతకోట్ల లింగయ్యతదితరులు పాల్గొన్నారు.

# చామకూరి వెంకన్న గౌడ్ 6వ వర్ధంతి వేడుకలు






**మద్దిరాల నీలగిరి వార్త జనవరి 15**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో చామకూరి వెంకన్న గౌడ్ వర్ధంతి వేడుకలు నిర్వహించడం జరిగినది మండల కేంద్రం మద్దిరాల గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ చామకూరి వెంకన్న గౌడ్ 6 వర్ధంతి వేడుకలు బుధవారం అంబేద్కర్ చౌరస్తాలో ఆయన విగ్రహం దగ్గర మాలారపు ఉమేష్ గౌడ్ చామకూరి కార్తీక్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కృష్ణమూర్తి హాజరై విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ మద్దిరాల గడ్డపై నడయాడిన ప్రేమ మూర్తి జనహృదయనేత కాంగ్రెస్ పార్టీ కోసం పరితపించిన జననేత ప్రజాసేవయే మాధవ సేవ అంటూ ప్రజల కోసం పార్టీ కోసం సేవ చేస్తూనే తనువు చాలించిన మహానుభావుడు చామకూరి వెంకన్న గౌడ్ అని కొనియాడారు దివంగత మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డికి ప్రియ శిష్యునిగా విధేయుడిగా మన్ననలు పొందారు నా తదనంతరం కాంగ్రెస్ పార్టీని కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుటకు యువకుడివి ఉత్సాహవంతుడివి కాంగ్రెస్ పార్టీకి సేవ చేయాలని నన్ను పార్టీలోకి ఆహ్వానించినది చామకూరి వెంకన్న గౌడ్ అని గుర్తు చేశారు వారి ఆశయ సాధన కోసం పార్టీ కోసం అహర్నిశలు కష్టపడతానని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు నలమాస ఉపేందర్ ఉప సర్పంచ్ కసనబోయిన లింగమ్మ లింగయ్య వార్డు మెంబర్ మట్టి పెల్లి మల్లేష్ రాంపాక సత్తయ్య రాంపాక ముత్తయ్య చామకూరి నరేష్ మల్లారపు కాశయ్య చామకూరి మురళి కొడిశాల వెంకన్న(గన్ మేన్) తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ హెచ్ ఆర్ సి, నల్గొండ జిల్లా అధ్యక్షుడిగా బండి నరేష్

**దేవరకొండ నీలగిరి వార్త**



ఎన్ హెచ్ ఆర్ సి నల్గొండ జిల్లా అధ్యక్షుడిగా కొండమల్లేపల్లి గ్రామానికి చెందిన బండి నరేష్ ను రాష్ట్ర అధ్యక్షులు ఆర్.బి రాథోడ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ పాషాలు నియామకం చేశారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన కొండమల్లేపల్లి కార్యాలయంలో బండి నరేష్ ను శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్ష పదవి అందజేసిన రాష్ట్ర అధ్యక్షుడుకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ పాషాకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా తాను ఎన్.హెచ్.ఆర్.సి అభివృద్ధి కోసం కోసం కృషి చేస్తానని తెలిపారు.

# ఉమ్మడి నల్గొండ జిల్లాలో మున్సిపాలిటీల్లో జనసేన పోటీ

**- మేకల సతీష్ రెడ్డి స్పష్టం**

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలోని అన్ని మున్సిపాలిటీల్లో జనసేన పార్టీ పోటీ చేస్తుందని ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జ్,మున్సిపల్ ఎన్నికల కోఆర్డినేటర్ మేకల సతీష్ రెడ్డి గారు స్పష్టం చేశారు. సూర్యాపేట పట్టణంలోని రిదికా హోటల్‌లో బుధవారం నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా జనసేన పార్టీ మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల ముందుకు వెళ్తుందన్నారు. పార్టీని మరింత బలోపేతం చేయడానికి నాయకులు,కార్యకర్తలు సమిష్టిగా, నిస్వార్థంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జనసేన పార్టీలో భారీగా చేరికలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు, హుజూర్‌నగర్ నియోజకవర్గం ఇంచార్జ్ సరికొప్పుల నాగేశ్వర రావు, మునుగోడు నియోజకవర్గం పీఓసీ శివ రెడ్డి, సూర్యాపేట నియోజకవర్గం పీఓసీ శివ సాయి, మిర్యాలగూడ నియోజకవర్గం పీఓసీ కోట్రా గోవర్ధన్, తుంగతుర్తి నియోజకవర్గం పీఓసీ అశోక్ నాయకులు ఎస్.కే. హస్సనుమియా, సైదులు, పొగుల శ్రీను, రవికిషోర్, వెంకట్,లింగ స్వామి,ప్రవీణ్ జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.




# వై - జంక్షన్ వద్ద ఘనంగా భోగి పండుగ సంబరాలు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట పట్టణంలోని కృష్ణ టాకిసు సమీపంలో వై జంక్షన్ వద్ద భోగి పండుగను ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున భోగి మంటలు వేశారు. ఈ కార్యక్రమంలో కాలని వాసులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం బియ్యంతో పులగం వండి ఆవు నెయ్యితో ప్రజలకు ప్రసాదాన్ని అందజేశారు. ఆ దారిలో వెళ్లే వాహనదారులకు ప్రసాదాన్ని అందించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ అందరం కలిసి మెలిసి పండుగ జరుపుకోవడంలోనే నిజమైన ఆనందం ఉందని అన్నారు. తాము ప్రతి సంవత్సరం బోగి సంక్రాంతి పండుగను, గణేష్ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని వారు తెలియజేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా పులిహోర పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు కాసారాబాద్ సోమన్న, ఓజర్ల సోమన్న, మారేపల్లి రామయ్య, సంగు సుశీల తదితరులు పాల్గొన్నారు.





# మద్దిరాలలో వాలీబాల్ టోర్నమెంట్

**మద్దిరాల నీలగిరి వార్త జనవరి 15**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగినది మండల కేంద్రం మద్దిరాల లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాలీబాల్ టోర్నమెంట్ ఆ పార్టీ నాయకులు ప్రారంభించారు సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఈ వాలీబాల్ టోర్నమెంటును నిర్వహిస్తున్నట్లు వడ్డానం మనోహర్ రావు తెలిపి ప్రారంభించారు గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేందుకు ఈ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని జిల్లా కాంగ్రెస్ నాయకులు వడ్డానం మనోహర్ రావు అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు ఎల్లు అశోక్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు చామకూరి శ్రీనివాస్ చామకూరి నారాయణ కాంగ్రెస్ పార్టీ మండల సేవాదళ్ అధ్యక్షులు వల్లపు రమేష్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టిపెల్లి లింగయ్య10 వ వార్డు నెంబర్ మూరగుండ్ల ఉమ వీరయ్య 4వ వార్డు నెంబర్ భాష పోయిన నాగయ్య 5వ వార్డు నెంబర్ మట్టిపల్లి మల్లేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగేల్లి నాగరాజు బొందే కోల సత్తయ్య కొమ్ము లింగయ్య మేడిదల అనిల్ పోతరారు మహేష్ లకుమల్ల రాజు ఉయ్యాల హుస్సేన్ లకు మల్ల భాస్కర్ ఓస అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీ కలకోవ గ్రామశాఖ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

- ముగ్గుల పోటీలనుప్రారంభించిన బిఆర్ఎస్ పార్టీ జిల్లానాయకులు
- మునగాల మాజీ సొసైటీ చైర్మన్ కందిబండ సత్యనారాయణ

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 14**

మునగాల:మండలపరిధిలోని కలకోవ గ్రామంలో బి.ఆర్.ఎస్.పార్టీ కలకోవ గ్రామశాఖఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు భాగంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది ఈ ముగ్గుల పోరీలను టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మునగాల సొసైటీ మాజీ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, మరియు బిఆర్ఎస్ పార్టీ మహిళా గ్రామ శాఖసభ్యులు కలిసి ముగ్గుల పోటీలను ప్రారంభించడం జరిగింది. ఇట్టి పోటీలలో 480 మంది మహిళలు ఇట్టి పోటీలలో పాల్గొనటం జరిగింది. వీరులో గెలుపొందిన వారికి ఫస్ట్ సెకండ్ థర్డ్ బహుమతులు అందచేసినారు. ఈ పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కూడా కన్సోలేషన్ బహుమతులు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమాన్ని గ్రామశాఖ అధ్యక్షుడు బెల్లంకొండ చిన్న వెంకన్న ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి టిఆర్ఎస్ పార్టీ నాయకులు. మామిడి సైదమ్మ, తొండల శైలజ,తొండల పద్మ, కాసాని మల్లయ్య సుంకర శ్రీను, పత్తిపాక లక్ష్మీనారాయణ,తొండల లింగయ్య, పనస వీరయ్య, పాతకోట్ల వెంకటేశ్వర్లు, మునగలేటి వీరబాబు, మునగలేటి నాగయ్య,గుండు నాగరాజు, మొక్క బోస్, తొండల నరేష్, పనస శ్రీను, తదితరులు పాల్గొన్నారు.





# అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవం

**నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్**

మండల పరిధిలోని బూరుగడ్డ శ్రీ ఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి వారి దేవస్థానంలో బుధవారం రోజున శ్రీగోధాదేవి వేణుగోపాలస్వామి వారి కళ్యాణం అత్యంత వైభవంగా జరిగినది. ఈ కార్యక్రమంలో: ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు. పి.శ్రీనివాస చార్యులు. రంగా చార్యులు. యరగానీ రాధా నాగరాజు. యరగానీ నాగన్న గౌడ్. దేశ్ముక్ అరుణ్ కుమార్. ఈడుపుగంటి సుబ్బారావు. గూడెపూ శ్రీనివాస్. సాముల శివారెడ్డి. బిక్షం. గురవయ్య. నరసింహారావు. రామస్వామి. మట్టపల్లి. ఆంజనేయులు. మరియు లక్ష్మి. పుష్పలత. సావిత్రమ్మ. విజయలక్ష్మి. స్వప్న. స్వాతి. ఆలయ సిబ్బంది వై కిరణ్ గౌడ్. వై రమేష్. వై ఉపేందర్. తదితరులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు,



# స్వర్ణ భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా సామూహిక భోగి పండ్ల వేడుక

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 14**

మునగాల:కోదాడ స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా పట్టణంలోని కోదండ రామాలయంలో తల్లిదండ్రులు పిల్లలను తీసుకువచ్చి కోలాటాల నృత్యాలతో సందడిగా ఆడి పాడారు. వేద పండితులు భోగిపండ్ల విశిష్టతను పిల్లలకు, తల్లిదండ్రులకు తెలియజేశారు. అనంతరం చిన్నారిపై భోగి పండ్లు పోసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ తమ స్వర్ణ భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో పండుగలు, పర్వదినాల విశిష్టత భావి తరాలకు తెలిసే విధంగా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం చిన్నారులకు పతంగులను పంపిణి చేశారు. దేవాలయంలో ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శులు చారుగాండ్ల ప్రవీణ, రాజశేఖర్, ఓరుగంటి కిట్టు, యాదవ్ సుధాకర్, వెంపటి వెంకటరమణ, రంగారావు, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.



# కన్నులపండువగా గోదా శ్రీనివాసుల కళ్యాణం

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

ధనుర్మాసాన్ని పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం శ్రీ గోదాదేవి శ్రీనివాసుల కల్యాణాన్ని ఆకాశమంత పందిరి వేసి శాస్త్రక్తంగా దేవాలయ అర్చకులు వేణుగోపాలచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలోని ఉత్తర బాగాన ఉన్నా ఖాళీ స్థలములో ప్రత్యేకమైన మండపాన్ని ఏర్పాటు చేసి శ్రీ గోదాదేవి కళ్యాణాన్ని నిర్వహించారు. సుమారు 1200 మంది దంపతులు ఒకే రకం వస్త్రధారణలో కళ్యాణంలో కూర్చొని ఆసాంతం తిలకించారు. ఈ కార్యక్ర మానికి తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి దంపతులు,ఏ ఐసి సి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ఈ కళ్యాణ వేడుకల్లో పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాల ఆచార్యులు కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. జీలకర్ర బెల్లం మాంగళ్య దారుణతో కళ్యాణ తంతు నిర్వహించారు. అర్చకులు ముత్యాల తలంబ్రాలు పోశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంకర్షణా చార్యులు, ఫణికుమార చార్యులు, శ్రీహరి చార్యులు, ఆండాల్ గోష్టి, వికాస తరంగిణి సభ్యులు పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రైతు బజార్ నుండి కోర్టు చౌరస్తా వరకు రహదారి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.








# "అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నేడు నిర్వహిస్తున్న

'- 'సంక్రాంతి సంబరాలు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన"
-మాస్టర్ జి" సినీగేయరచయిత ప్రజావాగ్గేయకళాకారులు
-"బహుజనవాగ్గేయకళాకారులు
-మచ్చ దేవేందర్"
-సూర్యాపేట డిఎస్పి వి ప్రసన్నకుమార్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 14**




మునగాల:మండలపరిధిలోని విజయ రాఘ వాపురం గ్రామంలో సంక్రాంతి పండుగ సంబరాల లో భాగంగా గురువారం అంబే ద్కర్ యువజనసంఘంఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా సినీ గేయ రచయిత ప్రజావాగే కళాకారులు మాస్టర్ జి, బహుజన వాగ్గేయ కళాకారులు మచ్చ దేవేందర్, సూర్యాపేట డిఎస్పి వి ప్రసన్న కుమార్, మునగాల ఎస్సై బి ప్రవీణ్ కుమార్, లు, విచ్చేయుచున్నారని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కత్తి శ్రీను, పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. అంతేకాకుండా సంక్రాంతి పండుగను పురస్క రించుకొని, 13వ తారీకు నుండి 15వ తారీకు వరకు నిర్వహించిన ముగ్గుల పోటీలు కబడ్డీ పోటీలలో పాల్గొని గెలుపొందిన వారికి బహుమతులు అందజేయడం జరుగుతుందని, ఇట్టి కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కత్తి శ్రీను కోరారు.

# తొమ్మిదవ వార్డులో ఘనంగా సంక్రాంతి సంబరాలు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సంక్రాంతి పండుగను ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు . బుధవారం నాడు స్థానిక 9 వ వార్డులో జరిగిన భోగిమంటలు కార్యక్రమంలో ఆయన పాల్గొని భోగి మంటలు వెలిగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినం ప్రజలందరికీ జీవితాలలో సంతోషాన్ని ఆనందాన్ని తీసుకొని రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజి ఎంపి బడుగుల లింగయ్య యాదవ్, మాజి గ్రంధాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, బిఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సవరాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి బూర బాల సైదులు, మాజి జెడ్పిటిసి జీడి భిక్షం, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ శ్రీనివాస్ దంపతులు , భాషా, మోత్కూరి సందీప్ లు పాల్గొన్నారు. అనంతరం అమ్మనాన్న ఫౌండేషన్ ఆద్వర్యంలో వార్డులో ముగ్గుల పోటీలను నిర్వహించారు. పలువురు మహిళలు రంగురంగుల సంక్రాంతి ముగ్గులు వేశారు. విజేతలకు పెరుమాళ్ల అన్నపూర్ణ శ్రీనివాస్ దంపతులు బహుమతులను అందజేశారు. అమ్మ నాన్న ఫౌండేషన్ ద్వారా తాము అనేక సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డు బిఆర్ఎస్ అధ్యక్షులు గుండగాని నాగభూషణం, రాము, దుర్గయ్య, అన్వర్,విజయ్, బొజ్జ సందీప్, బండమీది రజిత, ఉప్పలమ్మ పలువురు మహిళలు పాల్గొన్నారు.



# ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి భక్త రామదాసు జయంతి ఉత్సవాలకు ఆహ్వాన పత్రిక అందజేసిన ఉత్సవ కమిటీ సభ్యులు

**నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా ఈనెల 23,24,25, నేలకొండపల్లి లో భక్త రామదాసు జయంతి ఉత్సవాలు జరగనున్న సందర్భంగా ఖమ్మం వెళ్తున్న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు కి ఆహ్వాన పత్రిక కమిటీ సభ్యులు అందజేశారు..ఈ కార్యక్రమంలో సాదు రాధాకృష్ణమూర్తి,పెండ్యాల గోపాలకృష్ణమూర్తి, నంచర్ల దేవి ప్రసాద్,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజని,పాలేరు నియోజకవర్గం సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జెర్రిపోతుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# కలకోవకాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

- ముగ్గుల పోటీలనుప్రారంభించిన ఉపసర్పంచ్ అమరుగాని వీరభద్రం గౌడ్
- తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా రంగుల ముగ్గులు అద్దిన మహిళా సోదరిమణులు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 14**

మునగాల:మండలపరిధిలోని కలకోవ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉపసర్పంచ్ అమృగాని వీరభద్రం గౌడ్,ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు భాగంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది ఈ ముగ్గుల పోటీలకు కాంగ్రెస్ పార్టీ మండలనాయకులు గన్నా నరసింహారావు, కాంగ్రెస్ పార్టీ మహిళా గ్రామశాఖసభ్యులు కలిసి ముగ్గుల పోటీలను ప్రారంభించడం జరిగింది. ఇట్టి పోటీలలో 920 మంది మహిళలు ఇట్టి పోటీలలో పాల్గొనటం జరిగింది. వీరులో గెలుపొందిన వారికి ఫస్ట్ సెకండ్ థర్డ్ బహుమతులు ప్రకటించారు. ఈ పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కూడా కన్సోలేషన్ బహుమతులు ఇవ్వడం జరుగుతుందని నిర్వాహకులుతెలియజేశారు, ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొంగరి అప్పారావు, 8వవార్డు సభ్యులు పనస లింగయ్య, మాజీవార్డ్ నెంబర్ బొడ్డుపల్లి శ్రీను, బచ్చు శ్రీను, మాజీ విద్యా కమిటీ చైర్మన్ పనస పెద్ద శీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు పనస చిన్న శీను, గద్దల వెంకన్న, సురభి రామచంద్రయ్య,తుమ్మల వెంకటేశం, కొంపెల్లి శ్రీను,మండవ చిన్న సైదులు, బొలిశెట్టి నరసింహారావు, పనస తిరపయ్య,మునగలేటి నాగేష్, తదితరులు పాల్గొన్నారు.






# కబడ్డీ కేరింతలతో మార్మోగిన మాచాపూర్ మైదానం

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఎల్లారెడ్డి మండలం మాచాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన, పాలకవర్గ ఆధ్వర్యంలో, గ్రామ యువత సహకారంతో నిర్వహించిన ఎల్లారెడ్డి నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీలు బుధవారం దిగ్విజయంగా ముగిశాయి.ఈ పోటీల్లో మొత్తం 24 జట్లు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించగా, మైదానం క్రీడా కేరింతలతో మార్మోగింది. ఉత్కంఠభరితంగా సాగిన తుదిపోరులో లింగంపేట్ మండలం పర్మల్ల తాండా జట్టు ప్రథమ విజేతగా నిలిచి ప్రేక్షకుల చప్పట్లను అందుకుంది. విజేత జట్టుకు రూ.15,555/- నగదు బహుమతిని గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ అందజేశారు. రెండో స్థానాన్ని నాగిరెడ్డిపేట మండలం జప్తి జానకంపల్లి గ్రామ జట్టు దక్కించుకోగా, వారికి రూ.8,888/- నగదు బహుమతిని గ్రామ సర్పంచ్ గంగమ్మ ప్రదానం చేశారు. అలాగే పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు బెస్ట్ రైడర్, బెస్ట్ డిఫెండర్, బెస్ట్ ఆల్‌రౌండర్ అవార్డులు అందజేశారు. గ్రామీణ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడం, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా ఈ పోటీలను నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నోముల ప్రవీణ్ కుమార్, ఎల్లారెడ్డి మండలం మైనార్టీ ఉపాధ్యక్షులు ఎం.డి. యాసిన్, గ్రామ సెక్రెటరీ కృష్ణమూర్తి, ఆర్గనైజర్ టీం సభ్యులు కృపానందం, నర్సింలు, యాదగిరి, అనీఫ్ పాషా, చింటూతో పాటు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పోటీలను విజయవంతం చేశారు.



# ఎస్ యు పి ఎస్ సభ్యులకు ట్రావెలింగ్ బ్యాగుల అందచేత

## - విశ్రాంత ఉపాధ్యాయులకు సన్మానం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ నగరంలోని శివనగర్ ఉపాధ్యాయ సంక్షేమ పరపతి సంఘం 20. సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రతి సభ్యునికి 20,వేల రూపాయలు మూలధనము నుండి నగదుగా చెల్లించారు. మహాసభలో తీసుకున్న నిర్ణయం ప్రకారం ప్రతీ సభ్యునికి ట్రావెలింగ్ బ్యాగులు అందజేయడం జరిగింది. సంఘం అధ్యక్షులు పెద్దూరి పెద్దయ్య మాట్లాడుతూ పరపతి సంఘాలు సంఘటిత సమ్మేళనము, ఆర్థిక అవసరాలకు ఎంతగానో ఉపయోగపడతాయని వ్యాఖ్యానించారు. ఈమధ్య కాలంలో సంఘ సభ్యుడు వానమామలై రంగాచార్యులు పరమపదించిన సందర్భంగా వారి కుటుంబానికి 25,వేల రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించడం జరిగిందన్నారు. రిటైర్డ్ అయిన ఉపాధ్యాయులు అచ్చే పరమేశ్వర్, పాక శ్రీనివాసరావు, రుద్రోజు జగదీశ్వర చారిలకు మెమెంటో అందజేసి శాలువాలతో సన్మానించారు. ప్రధాన కార్యదర్శి పూల శ్రీనివాస్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలు నుండి సభ్యులు అందరూ సంఘటితంగా ఉంటూ మన ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతూ ఉన్నారని వారికి కృతజ్ఞత అభినందనలు తెలియజేశారు. గౌరవ అధ్యక్షులు గునిగంటి సాంబయ్య మాట్లాడుతూ రిటైర్డ్ ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వము నుండి రావలసిన పెన్షనరీ బెనిఫిట్స్ రావడం లేదని ఆవేదన వ్యక్తపరిచారు.ప్రభుత్వం వెంటనే స్పందించి వారికి రావలసిన పెన్షనరీ బెనిఫిట్స్ అందజేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పోడిశెట్టి శ్రీనివాస చారి, వేసాల జగతయ్య, ఇంద్ర కర్ణాకర్ రెడ్డి కల్లూరి వెంకటేశ్వర్లు పోశాల చంద్రయ్య, బత్తుల సత్యం,గుడికందుల సమ్మయ్య,కుసుమ సుధాకర్ పసునూరి రవిచందర్,పబ్బా వేణుగోపాల్ సోమేశ్వర శర్మ, బజ్జూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఆరెగూడెంలో ముగ్గుల పోటీలు

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం లోని ఆరెగూడెం గ్రామం లో బుధవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. గ్రామంలో మహిళలు పెద్ద ఎత్తున పోటీలో పాల్గొన్నారు. పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. మొదటి బహుమతి సుజాత, రెండో బహుమతి గొలుసు " పవిత్ర. మూడో బహుమతి వీనింద్ర, నాల్గవ బహుమతి ధనమ్మ. ఐదో బహుమతి స్వర్ణ లు పొందారు. కాగా పోటీలో పాల్గొన్న 110 మంది కి ప్రోత్సాహక బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వడ్డె విశాల, వార్డు సభ్యురాలు గొలుసు మణి, గౌరంట్ల అనంత లక్ష్మి-తదితరులు పాల్గొన్నారు..



# సీనియర్ నేషనల్ లో ఒడిషా జోరు

- పోరాడి ఓడిన తెలంగాణ.
- నిష్క్రమించిన తెలుగు రాష్ట్రాల జట్లు. - నేడు ఫైనల్స్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

58వ సీనియర్ నేషనల్ ఖోఖో ఛాంపియన్షిప్ లో ఒడిశా పురుషుల , మహిళల జట్లు జోరు కొనసాగించి సెమిస్ కి చేరాయి.హనుమకొండ జిల్లా కాజీపేట రైల్వే స్టేడియం వేదికగా జరుగుతున్న ఈ జాతీయ స్థాయి పోటీలో తెలుగు రాష్ట్రాల జట్లు క్వార్టర్ ఫైనల్లోనే నిష్క్రమించి నిరాశపరిచాయి. నువ్వా నేనా అన్నట్లు సాగిన పురుషుల ప్రీ క్వార్టర్ ఫైనల్లో ఆంధ్రప్రదేశ్ జట్టు 28-21 స్కోర్ తేడాతో ఆతిథ్య తెలంగాణ జట్టుకు షాక్ ఇచ్చింది. కిక్కిరిసిన ప్రేక్షకుల నడుమ ఆద్యాంతం ఉత్కంఠ భరితంగా సాగిన ఈ మ్యాచ్ లో తెలంగాణ జట్టులోని డిఫెండర్లు ఆశించిన మేర రాణించకపోవడం,ఆటగాళ్ల మధ్య సమన్వయ లోపంతో చేజింగ్ లో అధిక ఫౌల్స్,వ్యూహాలు వికటించిన ఫలితంగా ఓటమి పొందారు డిఫెండర్స్ జి. సుధీర్, బి. నరేష్ లు చెరో 2 ని.లు టైమింగ్ ఇవ్వగా, టి.నిరీక్షణ్,ఎన్. రాకేష్ లు చెరో 4 పాయింట్లు సాధించారు.ఆంధ్రప్రదేశ్ చట్టంలోని కిరణ్ ఆల్ రౌండ్ ప్రతిభతో 2ని.లు,1.5 ని.లు టైమింగ్ తో పాటు నాలుగు కీలక పాయింట్స్ సాధించి జట్టు విజయంలో ముఖ్య భూమిక వహించాడు. రామ్మోహన్,నరసయ్యలు సైతం రాణించి ఆంధ్ర జట్టు విజయానికి దోహదపడ్డారు. క్వార్టర్ ఫైనల్స్ ఫలితాలు.పురుషుల విభాగంలో నిరుటి విజేత రైల్వేస్ జట్టు కర్ణాటక పై 23 -15 స్కోర్ తేడాతో గెలుపొందింది.రైల్వేస్ జట్టులో మహేష్ ఆదిత్యలు చెరో 3.4 ని.లు ఆడగా,రోహన్ జగన్నాథులు చెరో 4 పాయింట్లు సాధించారు.మరో మ్యాచ్లో ఒడిశా జట్టు 29-23 స్కోర్ తేడాతో ఓడించి సెమిస్ కు చేరింది. కొల్హాపూర్ జట్టు ఢిల్లీపై 36 -24 స్కోర్ తో గెలుపొందింది.చివరి క్వార్టర్ ఫైనల్లో ఆంధ్ర జట్టు 16- 23 స్కోర్ తో నిరుటి రన్నరప్ మహారాష్ట్ర చేతిలో పరాజయం పాలైంది. ఆంధ్ర జట్టులో కె.రాంమోహన్ 1.28ని.లు అడగా,కిరణ్, ఫణీ, వీరాంజనేయులు చెరో 4 పాయింట్లు సాధించారు.సెమీఫైనల్ లో రైల్వేస్,ఒడిషాతో, కొల్హాపూర్,మహారాష్ట్రతో తలపడనున్నాయి .



**మహిళల విభాగంలో..**

మహిళల క్వార్టర్ ఫైనల్ లో డిఫెండింగ్ ఛాంపియన్ మహారాష్ట్ర 20-7 స్కోర్ తో పశ్చిమబెంగాల్ పై,ఢిల్లీ కొల్హాపూర్ పై 27- 25 స్కోర్ తో,ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా 24- 15 స్కోర్ తేడాతో గుజరాత్ పై,నిరుటి రన్నరప్ ఒడిషా 24-20 స్కోర్ తేడాతో కర్ణాటక పై విజయం సాధించి సెమిస్ లోకి ప్రవేశించాయి.సెమిస్ లో మహారాష్ట్ర, ఢిల్లీతో,ఒడిషా,ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా తో అమీతుమీకి సిద్ధమ య్యాయి.బుధవారం జరిగిన మ్యాచ్ లను భారత ఖోఖో సమాఖ్య చైర్మన్ త్యాగి, ప్రధాన కార్యదర్శి ఉప్కార్ సింగ్ , భారత ఖోఖో సమాఖ్య ఎథిక్స్ కమిషన్ చైర్మన్, తెలంగాణ ఖోఖో అసోసియేషన్ అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి ప్రారంభించగా ప్రధాన కార్యదర్శి నాతి కృష్ణమూర్తి,పోటీల నిర్వహణ కార్యదర్శి తోట శ్యాం ప్రసాద్, రాజారపు రమేష్ లు పాల్గొన్నారు.

# శ్రీగోదాదేవి రంగనాథుల కళ్యాణ మహోత్సవం

**నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం మంద్రాజుపల్లి గ్రామంలోని శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయంలో ధనుర్మాసం చివరి రోజు అయిన నేడు భోగి పండుగ సందర్భంగా శ్రీగోదాదేవి రంగనాథుల కళ్యాణ మహోత్సవం దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కళ్యాణానికి గడుపూడి శ్రీనివాసరావుబిసావిత్రి, తుమ్మ ఉపేందరావుబిరేణుక, మందపల్లి పవన్ కుమార్బిఅనూహ్య దంపతులు పీటలమీద కూర్చొని ఆలయ అయ్యగారు అమరవాది శేష గోపి కృష్ణ చేతుల మీదుగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించడానికి భక్తులు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం కమిటీ వారు భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.



# అంగరంగ వైభవంగా బోగి వేడుకలు

**నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లిమండలం లోని వివిధ గ్రామాలలో బోగి వేడుకలు అంగరంగ వైభంగా. నిర్వహించారు. తెల్లవారు జాము నుంచి ఉత్సవాలు చేపట్టారు.నేలకొండపల్లి లో పలు దేవాలయాలలో గోదాదేవి కళ్యానం నిర్వహించారు. కోరట్లగూడెంలో బోగి మంటల వద్ద సందడి చేశారు. బచ్చలకూరి నాగరాజు, కొత్తపల్లి సాయి, గడిపల్లి నవీన్, షేక్ సైదా, షేక్ మహబూబ్, పాషా, గడిపల్లి శ్రీను, షేక్ లాల్పా, షేక్ నజీర్ తదితరులు పాల్గొన్నారు. నేలకొండపల్లి లో జరిగిన సంబురాలలో జెర్రిపోతుల అంజిని, రాయపూడి రోహిత్ తదితరులు పాల్గొన్నారు.



# కరీమాబాద్ ఉర్సు గుట్ట శ్రీ రంగనాయక స్వామి దేవాలయంలో

## - అంగరంగ వైభవంగా శ్రీ గోదా రంగనాయక స్వామి కళ్యాణం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

సంక్రాంతి భోగి పర్వదినం ఉర్సుగుట్టపై నెలకొని ఉన్న శ్రీ గోదా రంగనాయక స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగినది ఇట్టి కల్యాణంలో అనేకమంది దంపతులు కళ్యాణంలో పాల్గొని న వారు కట్నకానుకలతో పాటు తలంబ్రాల బియ్యంలను సమర్పించినారు ప్రధాన అర్చకులు వరియోగుల భాస్కర స్వామి హరిప్రసాద్ లక్ష్మీ ప్రసాద్ కృష్ణ ప్రసాద్ ప్రవీణ్ ల మంత్రోచ్చారణ మధ్య కళ్యాణం జరిగినది ఇట్టి కల్యాణానికి వేలాది మంది భక్తులు పాల్గొన్నారు దేవాలయం తరఫున అన్నదానం నిర్వహించినారు శ్రీ గోదాదేవి రంగనాయకుల పంచ లోహ విగ్రహములు బంగారు పుస్తెలు రెండు లక్షల రూపాయల విలువ గలిగినవి దాత ఎన్నారై విజయవాడ ప్రాంతానికి చెందిన మద్దినేని ఫణికుమారి మురళీకృష్ణ దంపతులు ఆలయానికి బహుకరించినారు ఇట్టి కార్యక్రమంలో 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి కల్యాణోత్సవంలో పాల్గొని భక్తులను ఉద్దేశించి మాట్లాడినాడు ఉర్సుగుట్టపైనెలకొన్న గోదా రంగనాయక స్వామి దేవాలయం ఎంతో పురాతనమైనదని పూజలు నోచుకోని పరిస్థితులలో అయ్యగార్లు ముందుకు వచ్చి పూజలు నిర్వహిస్తున్నారని అభివృద్ధి లేక అయ్యగార్ల తోపాటు భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎటువంటి అభివృద్ధి కి నోచుకోలేదని దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖ మురళీధర్ రావు దృష్టికి తీసుకురాగా 50 లక్షల నిధులు మంజూరు చేసినారని అలాగే వరంగల్ మహా నగర పాలక సంస్థ మేయర్ గుండు సుధారాణి ఉర్సు గుట్టపై ఆధునీకరణతో కూడిన విద్యుత్ దీపములు ఏర్పాటుకు 25 లక్షల నిధులు మంజూరు చేసినారని త్వరలో కార్యరూపం దాల్చబోతుందని కార్పొరేటర్ మరుపల రవి తెలిపినారు చైర్మన్ బత్తిని నవీన్ ధర్మకర్త వంగ రి సురేష్ అభివృద్ధి కమిటీ సభ్యులు తౌటు జ్ఞానేదేవ్ అడ్డగట్ల జ్ఞానేశ్వర్ అంకం లక్ష్మీనారాయణ గట్ల నరేందర్ పాల్గొన్నారు.



# శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా కళ్యాణం మహోత్సవం

**నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వేణుగోపాల స్వామి ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా కళ్యాణం ఘనంగా నిర్వహించారు..అత్యంత వైభవంగా వేద పండితులు నిర్వహించారు భక్తులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో పూజారి మధు రాము నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి ఉపసర్పంచ్ మద్దినేని మహేష్ వార్డు నెంబర్లు కొల్లి అన్నపూర్ణ ఆలయ చైర్మన్ మన్నె రవి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ కనమర్లపూడి రమేష్,ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల అక్రమ అరెస్టులను, దాస్టికాన్ని ఖండించిన వరంగల్ జిల్లా ఐజెయు నాయకులు

- శ్రీరామ్ రామచందర్ (వరంగల్ జిల్లా అధ్యక్షులు) - మట్టా దుర్గాప్రసాద్ (వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి)
- కోదాటి గోపాలకృష్ణ (వరంగల్ జిల్లా కోశాధికారి)- కందుల శ్రీధర్ (ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు)
- సీనియర్ పాత్రికేయులు, చీఫ ఇన్పుట్ ఎడిటర్ దొంతు రమేష్, రిపోర్టర్లు పరిపూర్ణ చారి, సుధీర్ లను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడం అప్రజస్వామికం .బిబిబి- అరెస్టును ఖండించిన టియూడబ్ల్యూజే (ఐజేయు) వరంగల్ జిల్లా నాయకులు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ఎన్టీవీలో రిపోర్టర్ లు గా పనిచేస్తున్న వారికి ముందస్తు నోటీసులు, అరెస్టు వారెంట్, సెర్చ్ వారెంట్ లేకుండా లేకుండా అరెస్టులు చేయడం, కార్యాలయంలో సోదాలు నిర్వహించడం రిపోర్టర్లను భయభ్రాంతులను గురి చేయడాన్ని ఐజేయు నాయకులు ఓ ప్రకటనలో ఖండించారు. వీరిలో నేషనల్ కౌన్సిల్ సభ్యులు సంగోజురవి, మిద్దెల రంగనాథ్, సీనియర్ పాత్రికేయులు బుథారవు శ్రీనివాస్, యూనియన్ ఉపాధ్యక్షులు జన్ను స్వామి, కూర్మ వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శులు బొమ్మగాని సతీష్ కుమార్, చింతనూరి రాజు, బాదావత్ బాలాజీ, ప్రెస్ క్లబ్ బాధ్యులు పెద్దపల్లి వరప్రసాద్, వలిశెట్టిసుధాకర్, బాలవారి విజయరాజ్,సీనియర్ నాయకులు పెరుమాశీడ్ల మధుసూదన్, మైనార్టీ నాయకులు ఎం. సాజిద్, అమీర్,నయీం,బాబర్, అక్రమ్ హుస్సేన్ పాషా, బషీర్.

# 58వ సీనియర్ జాతీయ స్థాయి ఖోఖో పోటీలలో ఘనంగా భోగి పండుగ

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

బోగీ పండుగను పురస్కరించుకుని గ్రామీణ సంస్కృతి,సంప్రదాయాలను కాపాడాలనే ఉద్దేశంతో గౌరవనీయులైన తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి ఈరోజు బోగీ మంటలు ప్రారంభించారు.ఈ కార్యక్రమం పలు రాష్ట్ర ఖో-ఖో క్రీడాకారుల మధ్యలో కాజిపేట పట్టణంలో ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా వేడుకలు జరుపుకున్నారు.పిల్లలతో పాటు పెద్దలు కూడా సంప్రదాయ నృత్యాలు,పాటలతో కార్యక్రమాన్ని మరింత ఆకర్షణీయంగా మార్చారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

## మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసినది

ఉద్యమకారుడు బిజెపి నాయకులు భూమేష్ యాదవ్.

నీలగిరి వార్త కామారెడ్డి జిల్లా ప్రతినిధి.

సీనియర్ బిజెపి నాయకులు మలిదశ ఉద్యమకా నాయకుడు భూమేష్ యాదవ్ కామారెడ్డి ప్రజలకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## మద్యం బానిసై పురుగుల మందు తాగి కూలీ మృతి

నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి :

జనవరి 14 :



పెద్దపల్లి జిల్లా చందపల్లి గ్రామానికి చెందిన పొలం లక్ష్మణ్ (44), తండ్రి రాజేశం, వ్యవసాయ కూలీగా పని చేస్తూ జీవనం సాగించేవాడు. గత మూడు సంవత్సరాలుగా మద్యానికి బానిసై ప్రతిరోజూ మద్యం సేవించేవాడని కుటుంబ సభ్యులు తెలిపారు. ఎన్నిసార్లు హెచ్చరించినా తన అలవాటును మార్చుకోలేదని పేర్కొన్నారు. ఈ క్రమంలో ఈ నెల 7వ తేదీ సాయంత్రం సుమారు 7 గంటల సమయంలో లక్ష్మణ్ తన కూతురికి ఫోన్ చేసి, తనకు జీవించాలనే ఆసక్తి లేదని, పెద్దపల్లి డివిజన్ పరిధిలో పురుగుల మందు తాగినట్లు తెలిపాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు వెంటనే అతడిని పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి, అక్కడి నుంచి వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. అయితే అక్కడ చికిత్స పొందుతూ గురువారం ఉదయం సుమారు 6 గంటల సమయంలో లక్ష్మణ్ మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతుడి భార్య పొలం అంజలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతునికి ఒక కూతురు, ఒక కుమారుడు ఉన్నారు.

## లింగాపూర్‌లో మృతుల కుటుంబాలకు చందర్ పరామర్శ..!!

నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: జనవరి 14 :

రామగుండం 29వ డివిజన్ లింగాపూర్‌లో ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన కుటుంబాలను బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పరామర్శించారు. ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యకు పాల్పడిన కందుల తిరుపతిస్రవంతి దంపతుల కుటుంబాన్ని, ఆత్మహత్యకు పాల్పడిన ఆడెపు శ్రీకాంత్ కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. అలాగే రోడ్డు ప్రమాదంలో మరణించిన సిరిపురం అఖిల్ కుటుంబాన్ని, నగనూరి లక్ష్మి కుటుంబాన్ని, బీజేపీ నాయకులు కందుల పోచంసంధ్యారాణి కుటుంబాన్ని, జాపతి ప్రభాకర్, శ్రీనివాస్ కుటుంబాలను ఆయన కలిసి వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా కోరుకంటి చందర్ మాట్లాడుతూ, అనుకోని విషాదాలు కుటుంబాలను కలచివేస్తాయని, ఇలాంటి కష్టకాలంలో పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. బాధిత కుటుంబాలకు ఎప్పటికప్పుడు సహాయం అందించేందుకు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నారాయణదాసు మారుతి, పట్టణ అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్, మాజీ ప్రజాప్రతినిధులు ఆర్షనపల్లి శ్రీనివాస్, నిమ్మరాజుల సాగర్, సీనియర్ నాయకులు కందుల సత్తయ్య, ఆర్షనపల్లి రాజు, నిమ్మరాజుల రవి, ఆర్షనపల్లి శ్రీకాంత్, జాపతి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## అంతర్గాం మార్గంలో పాస్‌పోర్ట్ మిస్సింగ్..!!

- అందజేసిన వారికి 5,000 పారితోషికం.
- బైక్ ప్రయాణంలో పాస్‌పోర్ట్ పోయింది.
- పాస్‌పోర్ట్ కోసం యజమాని విజ్ఞప్తి.

నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి:

జనవరి 14 :

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం గోలివాడ గ్రామానికి చెందిన ధరణి శ్రీనివాస్‌కు చెందిన పాస్‌పోర్ట్ గల్లంతైంది. గోలివాడ నుంచి అంతర్గాం వైపు బైక్‌పై ప్రయాణిస్తున్న సమయంలో మార్గమధ్యలో పాస్‌పోర్ట్ పోయినట్లు ఆయన తెలిపారు. ఎఫ్0894622 నంబర్ కలిగిన పాస్‌పోర్ట్ ఎవరికైనా దొరికినట్లయితే 9951529798 నంబర్‌కు సమాచారం అందించాలని కోరారు. పాస్‌పోర్ట్‌ను సురక్షితంగా అందజేసిన వారికి ₹5,000 పారితోషికం ఇవ్వనున్నట్లు ధరణి శ్రీనివాస్ తెలిపారు. పాస్‌పోర్ట్ లభ్యమైతే వెంటనే తెలియజేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



AFFIDAV T

I, DHARANI SRINIVAS S/o KISTAIAH, Age : 39 Years, R/o H.No: 1-91/B, Goliwada, Anthergaon Mandal, Peddapalli Dist, Telangana State, India, do hereby solemnly affirm and state as follows:-

1. That I am deponent herein and as such well aqunited with the facts deposing hereto.
2. I submit that I am the holder of Pass Port Vide No: F0894622, Date of issue 28-09-2004, the said pass port has been lost by me while I am travelling from Home to Goliwada Bus Stop on 20-11-2025, and inspite of my best efforts, I am unable to trace it and it is lost beyond recovery, I shall submit the said pass port it is traced in future.
3. That I am in need of DUPLICATE PASSPORT which deserve to be issued.
4. Therefore the kind authorities may kindly to issued Duplicate Passport to me at an early date on humanitarian grounds.
5. That I will be fully held in this regard if there are anything arise in future.
6. That I am making this affidavit as per required by the concerned authorities.

I, swear and declare that the content of this affidavit are true and correct the best my own knowledge and belief, and if found false I may be punished according to the law. Hence this declaration.

DEPONENT

Sworn and signed before me on this the 27th day of Dec 2025 at Godavarikhani.

ATTESTED
NOTARY
MOHD. SALEEM BAIG
B.A. P.M.I.R. LL.B
ADVOCATE
# 21-2-146, Markandeya Colony
Main Road, Godavarikhani-505 209
Appointed by Govt. of T.S. India

Sworn and Signed before me
On Date: 27/12/2025

## ఎన్టీవీ జర్నలిస్టు అరెస్టు తొందరపాటు చర్య

- కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

హైదరాబాద్,జనవరి14 నీలగిరి వార్త

ఎన్టీవీలో వచ్చిన ఓ కథనంపై రేవంత్ సర్కార్ ఓవర్ రియాక్షన్ చేస్తోంది. జర్నలిస్టులపై రేవంత్ సర్కార్ ప్రతాపంపై పౌరసంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. తాజాగా ఎన్టీవీ జర్నలిస్టుల అక్రమ అరెస్టులను కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి ఖండించారు. అర్ధరాత్రి జర్నలిస్టులను అరెస్ట్ చేయడం మంచిది కాదని హితవు పలికారు. నోటీసులు ఇచ్చి వ్యక్తిగతంగా వివరణ తీసుకుంటే బాగుండేదన్నారు. జర్నలిస్టుల అరెస్టులతో రాష్ట్రంలో యుద్ధ వాతావరణం ఏర్పడే ప్రమాదం ఉందని తెలిపారు. ఇది కాంగ్రెస్ పార్టీకి ప్రభుత్వానికి మంచిది కాదన్నారు. తెలంగాణ పోలీసుల చర్యలను ఖండిస్తున్నా.. తలుపులు బద్దలుగొట్టి దౌర్జన్యంగా బద్దలుగొట్టి ఇంట్లోకి వచ్చారు. పండగకు భార్యతో వెళ్తుండగా ఎన్టీవీ ఇన్‌పుట్ ఎడిటర్‌ను లాక్కెళ్లడం సరికాదు. ప్రొసీజర్, నోటీసులు లేకుండానే పోలీసులు అరెస్ట్ చేశారు. ఇది పార్టీకి, ప్రభుత్వానికి మంచిది కాదని వ్యాఖ్యానించారు.

## అనంతపల్లి గ్రామంలో ముగ్గుల పోటీ నిర్వహించిన సర్పంచ్ పాలకవర్గం

- బహుమతులు ప్రధానం చేసిన అనంతపల్లి గ్రామ సర్పంచ్ చిలుక బాబు పాలకవర్గం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలంలో అనంతపల్లి గ్రామంలో సంక్రాంతి సందర్భంగా అనంతపల్లి సర్పంచ్ పాలక వర్గం ఆధ్వర్యంలో గ్రామంలో బుధవారం రోజున ముగ్గుల పోటీ నిర్వహించారు గ్రామంలో మహిళలు యువతులు చిన్నారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ముగ్గుల పోటీలో పాల్గొని రంగు రంగుల ముగ్గులు వేసారు గ్రామ సర్పంచ్ చిలుక బాబు నిర్వహించిన ముగ్గుల పోటిలో గెలిచిన మహిళలకు మొదటి బహుమతి పొందిన కంబాల మనిషా రెండవ బహుమతి పొందిన కంబాల హేమలత మూడవ బహుమతి పొందిన కవ్వంపెల్లి రోజా లకు బహుమతులు ప్రధానం చేసిన అనంతపల్లి సర్పంచ్ చిలుక బాబు మరియు పాలక వర్గం సభ్యులు మరియు ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతి కూడా ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సలేంద్ర సుజాత అనిల్ ఐతం అంజయ్య కంబాల లక్ష్మి మొగ్గయ్య ఐతం లహరి శ్రీనివాస్ గ్రామస్తులు మాజీ సర్పంచ్ ఐతం అంజయ్య శంకరయ్య సలేంద్ర నర్సయ్య బుర్ర సత్తయ్య లక్ష్మి రాజం సాగర్ మాజీ వార్డు సభ్యులు కవ్వంపల్లి పద్మ మల్లేశం మరియు జువ్వాడి మధుసూదన్ రావు బుర్ర శేఖర్ సలేంద్ర మల్లయ్య బుర్ర శ్రీనివాస్ విష్ణు ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## సీఐఎస్ఎఫ్ దాడితో భగ్నమైన బొగ్గు దొంగల కుట్ర..!!



- అర్ధరాత్రి లక్ష్మీపురం వద్ద బొగ్గు దొంగతనానికి యత్నం..
- బొగ్గు లోడ్ వాహనం వదిలేసి దొంగల పరారీ.- బొగ్గుతో కూడిన వాహనం స్వాధీనం.

నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి:



జనవరి 14 :

సీఐఎస్ఎఫ్ యూనిట్ (ఆర్ఎస్టీపీఎస్) రామగుండం పరిధిలో బొగ్గు దొంగతనానికి దుండగులు చేసిన ప్రయత్నాన్ని భద్రతా సిబ్బంది అప్రమత్తతతో అడ్డుకున్నారు. బుధవారం అర్ధరాత్రి 12.10 గంటల సమయంలో లక్ష్మీపురం సమీపంలోని రైల్వే వ్యాగన్ల నుంచి బొగ్గును దొంగిలించేందుకు కొందరు దుండగులు యత్నిస్తున్నట్లు సీఐఎస్ఎఫ్ ఇంటెలిజెన్స్ వింగ్‌కు సమాచారం అందింది. ఈ విషయాన్ని వెంటనే యూనిట్ కమాండర్, ఎన్టీపీసీ రామగుండం సీనియర్ కమాండెంట్ అరవింద్ కుమార్‌కు తెలియజేశారు. సమాచారం అందుకున్న వెంటనే ఆయన ఆదేశాలతో క్విక్ రియాక్షన్ టీమ్ (క్యూఆర్టీ), విజిలెన్స్ బృందాలు సంఘటనా స్థలానికి చేరుకుని తనిఖీలు చేపట్టాయి. ఈ సమయంలో దుండగులు బొగ్గును వాహనంలోకి లోడ్ చేస్తున్నట్లు గుర్తించారు. అయితే సీఐఎస్ఎఫ్ సిబ్బంది ఉనికిని గమనించిన దుండగులు చీకటిని ఆసరాగా చేసుకుని అక్కడి నుంచి పరారయ్యారు. దుండగులు వదిలివెళ్లిన టీఎస్02 యుబి 6338 నంబర్ కలిగిన అశోక్ లేలాండ్ గూడ్స్ క్యారియర్‌తో పాటు అందులోని బొగ్గును సీఐఎస్ఎఫ్ సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసిన వాహనం, బొగ్గును తదుపరి చట్టపరమైన చర్యల కోసం ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్‌కు అప్పగించినట్లు అధికారులు తెలిపారు.



## మాజీ కౌన్సిలర్ కన్నయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన షబ్బీర్ అలీ

ఉమ్మడి జిల్లా ప్రతినిధి నీళ్లగిరి వార్త

కామారెడ్డిమాజీ కౌన్సిలర్ కోయల్‌కార్ కన్నయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ షబ్బీర్ అలీకామారెడ్డి పట్టణానికి చెందిన ప్రముఖ నాయకులు, మాజీ కౌన్సిలర్ కోయల్‌కార్ కన్నయ్య గారి తల్లి మరణం పట్ల రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ సానుభూతి వ్యక్తం చేశారు. బుధవారం కన్నయ్య గారి నివాసానికి వెళ్లిన షబ్బీర్ అలీ వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కన్నయ్య గారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఆమె మృతి కుటుంబానికి సంక్రాంతి తీరని లోటని పేర్కొన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ కష్ట సమయంలో వారి కుటుంబానికి మనోధైర్యం కలగాలని ఆయన భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు ప్రముఖులు పాల్గొన్నారు.



## వేములవాడలో అఖిల భారత యాదవ మహాసభ క్యాలెండర్ ఆవిష్కరణ

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం ఆరెపల్లి గ్రామంలోని ఇస్కాన్ దేవాలయంలో అఖిల భారత యాదవ మహాసభ వేములవాడ అర్బన్ మండల క్యాలెండర్‌ను బుధవారం ఘనంగా ఆవిష్కరించారు. అర్బన్ మండల అధ్యక్షులు మారవేని మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సంకెపల్లి యాదవ సంఘం అధ్యక్షులు మారవేని గంగయ్య యాదవ్, సొసైటీ అధ్యక్షులు పెరుగు ఎల్లయ్య యాదవ్, మాజీ ఉప సర్పంచ్ పెరుగు పర్శరాము యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదవుల ఐక్యతను చాటిచెప్పేలా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారవేని మల్లేశం యాదవ్, పెరుగు బాలయ్య యాదవ్, కాసార్ల అరుణ్, జింక అశోక్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## గిన్నిస్ వరల్డ్ రికార్డ్ విజేత సమిత్ రెడ్డికి మల్లారంలో ఘన స్వాగతం

నేడు ఘనంగా సన్మానించిన రూరల్ బీసీ సెల్ నేతలు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

గూగుల్ డెవలపర్స్ ఏజెంటాథాన్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) విభాగంలో గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించిన వేములవాడ రూరల్ మండలం మల్లారం గ్రామానికి చెందిన యువ శాస్త్రవేత్త సంగం సమిత్ రెడ్డికి స్వగ్రామంలో ఘన స్వాగతం లభించింది. ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొంది అధికారిక మెడల్ మరియు సర్టిఫికేట్‌తో గ్రామానికి చేరుకున్న సమిత్ రెడ్డిని స్థానిక ప్రజలు మరియు రాజకీయ నేతలు సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వేములవాడ రూరల్ కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షులు వంగపల్లి మల్లేశం ఆధ్వర్యంలో సమిత్ రెడ్డిని శాలువాతో కప్పి ఘనంగా సన్మానించారు. 36 గంటల పాటు నిరంతరంగా శ్రమించి 6 కొత్త ఏఐ ఏజెంట్లను రూపొందించి గిన్నిస్ రికార్డు సృష్టించడం అసాధారణమైన విషయమని, ఇది వేములవాడ నియోజకవర్గానికి మరియు కరీంనగర్ జిల్లాకు గర్వకారణమని నేతలు కొనియాడారు. గ్రామీణ ప్రాంతం నుండి వచ్చి ప్రపంచ వేదికపై మెరిసిన సమిత్ రెడ్డి నేటి యువతకు స్ఫూర్తిప్రదాత అని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సంఘ స్వామి యాదవ్, బత్తిని ఎల్లా గౌడ్, జిల్లా ఎస్సీ కన్వీనర్ ఎడపల్లి అనిల్ ప్రశంసించారు. తన విజయానికి తల్లిదండ్రులు సంగం వీరారెడ్డి, అర్పితల ప్రోత్సాహమే కారణమని సమిత్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ అదిల్ పాషా, సోషల్ మీడియా ప్రతినిధి చిలుక ప్రభాకర్, రాజీవ్ మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సమిత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.





## బోగీ పండుగ సందర్భంగా ప్రజలకి అయ్యప్ప స్వామి ఆలయంలో శుభాకాంక్షలు తెలిపిన

- బీసీ నేతలు కొండ దేవయ్య, పాలాస నరేందర్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

బోగీ పండుగ సందర్భంగా అయ్యప్ప స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి ప్రజలు ఘనంగా,సంతోషంగా పండుగ జరుపుకోవాలని స్వామివారిని వేడుకున్న కొండ దేవయ్య, పాలాస నరేందర్ బోగీ పండుగ శుభ సంధర్భంగా తిప్పాపురం అయ్యప్ప స్వామి వారి ఆలయంలో పూజలు నిర్వహించి,బొగబాగ్యాలనిచ్చే బోగీ పండుగతో పాటుగా సంక్రాంతి కనుము ముక్కనుము పండుగలను ప్రజలంతా ఆనందంగా జరుపుకోవాలని ప్రజలందరి జీవితాల్లోకి భోగభాగ్యాలు తీసుకురావాలని ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని,పాడి పంటలు సమృద్ధిగా పండాలని రాష్ట్ర బీసీ సంఘం గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య,ఉత్తర తెలంగాణ జిల్లాల బీసీ సాధికారిత సంఘం ఇంచార్జీ పొలాస నరేందర్లు స్వామి వారిని వేడుకున్నారు.సంక్రాంతి,కనుమ, ముక్కనుము ,బోగీ పండుగలను పురస్కరించుకొని ఆలయంలో అయ్యప్ప స్వామి వారి భక్తులకు,పట్టణ ప్రజలకు బీసీ నేతలు కొండ దేవయ్య, పొలాస నరేందర్లు పలువురికి హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలియజేసినారు.



## నాంపల్లి గుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ఘనంగా గోదా రంగనాథ స్వామి కళ్యాణం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వరి దేవస్థానం దత్తత దేవాలయమైన నాంపల్లి గుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ఈరోజు శ్రీ గోదా రంగనాథ స్వామివారి కళ్యాణోత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు.ఈ కళ్యాణోత్సవానికి కన్యాదాతలుగా రాచకొండ రామాచార్యులు సంధ్యారాణి దంపతులు పాల్గొని మాంగలిక కార్యక్రమాలు నిర్వహించారు ఆలయ అర్చకులు వేదోక్త పద్ధతిలో స్వామివారి కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు కళ్యాణ మండపాన్ని మామిడి తోరణాలు రంగురంగుల పూలతో సుందరంగా అలంకరించామని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయడంతో పాటు అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించామని ఆలయ ఈవో శ్రీమతి రమాదేవి తెలిపారు.ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.







## కురుమ సంఘం అధ్వర్యంలో బీరప్ప స్వామి ఆలయం వద్ద నూతన సర్పంచ్ ముత్త సంజన మహేష్ కు సన్మానం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలంలోని చంద్రగిరి గ్రామంలో కురుమ సంఘం అధ్వర్యంలో బీరప్ప స్వామి ఆలయం వద్ద నూతన సర్పంచ్ ముత్త సంజన మహేష్ కి శుభాకాంక్షలు తెలిపి సన్మానం చేసిన కురుమ సంఘం అధ్యక్షులు ముత్త ఎల్లయ్య,మోహన్, మంద మల్లేశం, ఏనుగుల అంజయ్య, ఏనుగుల అశోక్, మంద అనిల్ కుమార్ , మల్లేశం, రవి కిరణ్, మధుతేజ, శశి కుమార్, మంద శ్రీనివాస్, మంద మల్లవ్వ మంద కనుకవ్వ, మంద పద్మ, ఏనుగుల లచ్చవ్వ ముత్త వెంకట లక్ష్మి,పద్మ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ చేపట్టిన అభివృద్ధి పనులు చూసి ఒక్కసారి కాంగ్రెస్ పార్టీ కి మున్సిపల్ లో అవకాశం ఇవ్వండి

- వేములవాడ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ మీడియా సమావేశం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని మహాలింగేశ్వర గార్డెన్స్ లో వేములవాడ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ మీడియా సమావేశం పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నేతలువేములవాడ పట్టణం, దేవాలయ అభివృద్ధి లో భాగంగా ప్రభుత్వం ముందుకు వెళ్తుంది ఇప్పటికే 150 కోట్లతో అభివృద్ధి చెందుతుంది, 47 కోట్లతో రోడ్ వెడల్పు కార్యక్రమం జరుగుతుందిపట్టణ సుందరీకరణలో భాగంగా 2 కోట్ల 65 లక్షలతో బైపాస్ రోడ్ లో కొత్తగా సెంట్రల్ లైటింగ్ పట్టణంలో అన్ని కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీ ల కోసం 4 కోట్లు కేటాయించండ్ జరిగింది 1 కోటి 40 లక్షలతో గుడి చెరువులో బోటింగ్ కి ఏర్పాటు చేయబోతున్నాం కుల మతాలకు అతీతంగా అంబేద్కర్ భవనం నిర్మాణం కోసం, బీసీ భవన్ కోసం, గిరిజన ల కోసం ఎస్టీ భవనం కోసం,క్రిస్టియన్ ల కోసం, ముస్లిం సోదరులకు పెండింగ్ లో ఉన్న షాది ఖాన్ భవనం కోసం నిధులు మంజూరు చేయడం జరిగింది పట్టణం, రాజన్న ఆలయ అభివృద్ధి యే ధ్యేయం వచ్చే ఎన్నికల్లో సంపూర్ణ ఆశీస్సులు మా ప్రభుత్వానికి అందివ్వాలని పట్టణ ప్రజలను కోరుతున్నాను.గంగమ్మ తల్లి దేవాలయం కి బ్రిడ్జి నిర్మాణం లేక పోవడం వలన గతంలో మాట ఇచ్చాము, ఇప్పుడు బ్రిడ్జి నిర్మాణం కోసం నిధులు మంజూరు చేశాము..



### ఫెడరల్ ప్రభుత్వం మనది..

ఎన్నికలు రాగానే ప్రజలను తప్పుదోవ పట్టించే వారు ఉంటారు ప్రజలు జాగ్రత్తగా ఉండాలి ప్రతిపక్షాల గందరగోళ ప్రకటనల తో మోస పోవద్దు వేములవాడ మున్సిపల్ లో ఓ సారి బిఆర్ఎస్, మరోసారి బీజేపీ కి అవకాశం ఇచ్చారు ఏం అభివృద్ధి చేశారు..? రెండేళ్ల లో కాంగ్రెస్ చేపట్టిన అభివృద్ధి పనులు చూసి ఒక్క సారి కాంగ్రెస్ పార్టీ కి మున్సిపల్ లో అవకాశం ఇవ్వాలని కోరుతున్నాము

## శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో ఘనంగా గోదారంగనాయక స్వామివారి కళ్యాణోత్సవం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీస్వామివారి అనుబంధ దేవాలయమైన శ్రీ వేణుగోపాల స్వామివారి ఆలయంలో బుధవారం తేది: 14 జనవరి సాయంత్రం గం. 5.45 నిమిషాలకు శ్రీ గోదారంగనాయక స్వామివారి కళ్యాణోత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు ఈ కళ్యాణోత్సవానికి కన్యాదాతలుగా రాచకుంట శ్రీ భాను శ్రీమతి క్రాంతి దంపతులు పాల్గొని మాంగలిక కార్యక్రమాలు నిర్వహించారు ఆలయ అర్చకులు, వేద పండితులు వేదోక్త పద్ధతిలో కళ్యాణోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు ఆలయాన్ని మామిడి తోరణాలు, కొబ్బరి తోరణాలు రంగురంగుల పూల అలంకరణలతో సుందరంగా ముస్తాబు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని ఆలయ ఈవో రమాదేవి తెలిపారు ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.



## వినూత్న రీతిలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం

- రోడ్డు భద్రత పాటించే వారికి గులాబీ పువ్వులు ఇస్తూ వారిని
- అభినందించిన వేములవాడ రూరల్ ఎస్ ఐ వెంకట్రాజం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

జాతీయ రోడ్డు భద్రత కార్యక్రమం "ూతీతీఅజవ ూశ్రీఅజవ" అనే థీమ్‌తో రోడ్డు భద్రత మీద ప్రజల్లో అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అని వేములవాడ రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ వెంకట్రాజం తెలిపారు ఈ సందర్బంగా ఎస్ఐ వెంకట్రాజం మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రతి పౌరుడు బాధ్యతగా తీసుకొని ప్రతి ప్రయాణం సురక్షితంగా ముగిసి, ప్రతి వ్యక్తి క్షేమంగా ఇంటికి చేరాలనే సందేశాన్ని ఈ థీమ్ స్పష్టంగా తెలియజేస్తుంది అని తెలిపారు. వాహనదారులు ముఖ్యం గా అతివేగంగా వాహనాలు నడపకూడదు అని మద్యం సేవించి వాహనం నడపడం వల్ల మీకు మరియు ఎదుటి వారికి ప్రమాదం అని, మోటార్ సైకిల్ లు నడిపేవారు విధిగా హెల్మెట్ ధరించకపోవటం, కార్ లు నడిపే వారు సీట్‌బెల్ట్ ధరించకపోవడం, మొబైల్ ఫోన్ వినియోగం వంటి కారణాల వల్ల రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయి. ట్రాఫిక్ నియమాలు విధిగా అందరూ పాటించాలి అని సూచించారు.








## 18న ఖమ్మం జిల్లాలో సిఎం పర్యటన

- సిపిఐ మహాసభలకు రేవంత్ హాజరు

ఖమ్మం,జనవరి14 నీలగిరి వార్త

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈనెల 18న ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారు. ఖమ్మం జిల్లాలో నిర్వహిస్తున్న సీపీఐ జాతీయ మహసభల్లో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొననున్నారు. అదేరోజు ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మద్దులపల్లిలో రూ.25 కోట్లతో నూతనంగా నిర్మించిన మద్దులపల్లి మార్కెట్ యార్డ్, రూ.25 కోట్లతో నిర్మించిన నర్సింగ్ కళాశాల ను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. అదేవిధంగా రూ.108 కోట్లతో నిర్మించబోయే జేఎన్‌టీయూ భవన నిర్మాణానికి వర్చువల్‌గా సీఎం శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం బహిరంగ సభ నిర్వహించే అవకాశం ఉంది. అందులో భాగంగా మద్దులపల్లి మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ ప్రాంతాన్ని సీపీ సునీల్‌దత్, ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ పిల్లి.రాంప్రసాద్, మార్కెట్ చైర్మన్ హరినాదబాబులు పరిశీలించారు.

## రైలు నుంచి కిందపడి ఆర్మీ జవాన్ మృతి

వరంగల్,జనవరి14 నీలగిరి వార్త

రైలు ప్రయాణంలో ప్రమాదవశాత్తు జారిపడి భారత సైన్యంలో సుబేదార్‌గా పనిచేస్తున్న ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ విషాదకర ఘటన వరంగల్ జిల్లాలో చోటుచేసుకుంది. వరంగల్ జీఅర్పీ హెడ్ కానిస్టేబుల్ రవీందర్ రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తమిళనాడుకి చెందిన సంతోష్ కుమార్ (48) పంజాబ్‌లోని అమృత్‌సర్‌లో ఇండియన్ ఆర్మీ సుబేదార్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ నెల 12వ తేదీన ఆయన న్యూఢిల్లీ నుంచి చెన్నై వెళ్లే అండమాన్ ఎక్స్‌ప్రెస్ (ట్రైన్ నెం. 16032)లో ప్రయాణిస్తున్నారు. అదే రోజు రాత్రి 10:40 గంటల సమయంలో రైలు కేసముద్రం- ఇంటికన్నె రైల్వే స్టేషన్ల మధ్యకు రాగానే సంతోష్ కుమార్ ప్రమాదవశాత్తు రైలు నుండి కిందకు జారిపడ్డారు. ఈ ప్రమాదంలోఆయన అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. రైల్వే అధికారులు ఇచ్చిన సమాచారం మేరకు వరంగల్ రైల్వే పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. మృతుని వద్ద లభించిన ఫోన్ నంబర్ల ఆధారంగా కుటుంబ సభ్యులకు సమాచారం చేరవేసి, మృతదేహాన్ని ఎంజీఎం దవాఖాన మార్చురీకి తరలించి దర్యాప్తు చేపట్టారు.

## ఓరుగల్లు కోటలో ఘనంగా భోగి మంటలు

- ఉత్సాహంగా పాల్గొన్న నగర ప్రజలు

వరంగల్,జనవరి14 నీలగిరి వార్త

చరిత్ర కోట గోడల మధ్య సంక్రాంతి సంబురం మొదలైంది. మంచు కురుస్తున్న వేళ, ఓరుగల్లు లోగిళ్లు భోగి మంటల సెగలతో వేడెక్కాయి. మనసులోని మాలిన్యాలను వదిలించుకోవాలనే సందేశంతో నగరవాసులు భోగి పండుగను బుధవారం ఘనంగా జరుపుకున్నారు.వరంగల్‌లోని పలు ప్రాంతాల్లో తెల్లవారుజామునే మహిళలు తమ ఇంటి ముందు కళ్లాపి చల్లి, అతి పెద్ద ముగ్గులను తీర్చిదిద్దారు. ముఖ్యంగా ఖిలా వరంగల్, శివనగర్, చింతల్, పుప్పాలగుట్ట, ఆదర్శనగర్, దూపకుంట, బొల్లికుంట, గాడిపల్లి గ్రామాలతో పాటు నగరంలోని పాతబస్తీలలో గొబ్బెమ్మల సందడి ప్రత్యేకంగా కనిపించింది. పసుపు కుంకుమలతో అలంకరించిన గొబ్బెమ్మల మీద నవధాన్యాలు చల్లి ప్రకృతిని పూజించడం విశేషం. నగరంలోని అపార్ట్‌మెంట్ కల్చర్‌లోనూ సంప్రదాయం వెల్లివిరిసింది. అపార్ట్‌మెంట్ వాసులంతా సామూహికంగా భోగి మంటలు వేసి, ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పాత కాలపు ఆచారాలను నేటి తరానికి పరిచయం చేస్తూ, హరిదాసుల కీర్తనల మధ్య గడిపిన క్షణాలు అలరించాయి. ఎ÷-లాస్టిక్, టైర్ల వంటి హానికర వస్తువులను మంటల్లో వేయకుండా, కేవలం పిడకలు, చెక్క ముక్కలతో 'పర్యావరణ హిత భోగి'ని జరుపుకోవడం విశేషం. కులమతాలకు అతీతంగా బస్తీల్లో అందరూ కలిసి భోగి మంటల దగ్గర ఆత్మీయ ఆలింగనం చేసుకొన్నారు. మకర సంక్రాంతి కోసం వరంగల్ నగర మార్కెట్లు ఇప్పటికే కిక్కిరిసిపోయాయి. అలాగే పిండి వంటల వాసనలతో ఓరుగల్లు వీధులు ఘుమఘుమలాడుతున్నాయి.

## రాజకీయ క్రీడలో భాగంగానే అరెస్టులు

కాంగ్రెస్ సర్కరార్ తీరుపై ఎమ్మెల్యే పల్లా ఆగ్రహం

హైదరాబాద్,జనవరి14 నీలగిరి వార్త

ఎన్‌టీవీ జర్నలిస్టుల అక్రమ అరెస్ట్ ను ఖండిస్తున్నామని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం తమ రాజకీయ క్రీడలో భాగంగా నచ్చిన వారిని మంత్రులను చేయడానికి టీవీ చానెళ్లకు లీకులు ఇచ్చి ఉపయోగించుకొని మరల వారి మీదనే సిట్ వేసి అరెస్టులకు పాల్పడుతుందని ఆరోపించారు. అర్ధరాత్రి అక్రమంగా ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా తలుపులు బద్దలు కొట్టి ఇంట్లోకి వెళ్లి అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. జరుగుతున్న పరిణామాలన్నీ డ్రామాలని యావత్ ప్రజలకు తెలుసనీ, ఎమర్జెన్సీని తలపించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలు ఉన్నాయని మండిపడ్డారు. అరెస్ట్ చేసిన వారిని బేషరతుగా వెంటనే విడుదలచేయాలి డిమాండ్ చేశారు.కాగా, ఎన్టీవీ ఇన్‌పుట్ ఎడిటర్ దొంతు రమేశ్, రిపోర్టర్లు పరిపూర్ణచారి, సుధీర్‌లను మంగళవారం రాత్రి పోలీసులు అరెస్టు చేశారు. కుటుంబంతో విదేశాలకు వెళ్తుండగా దొంతు రమేశ్‌ను హైదరాబాద్ ఎయిర్‌పోర్టులో అరెస్టు చేయగా.. మరో ఇద్దరు రిపోర్టర్లను సైతం అదుపులోకి తీసుకున్నారు.

# జర్నలిస్టులపైనే సిట్ ఎందుకు

- కాంగ్రెస్ నేతల అవకతవకలపై సిట్ వేయండి
- అన్నింటిపైనా దమ్ముంటే విచారణ జరపండి
- వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ డిమాండ్

**హైదరాబాద్,జనవరి14 నీలగిరి వార్త**

జర్నలిస్టుల అరెస్టుపై వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుడు మెతుకు ఆనంద్ మండిపడ్డారు. జర్నలిస్టులను అరెస్టు చేసి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మెతుకు ఆనంద్ మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర మంత్రి, మహిళా ఐఏఎస్ అధికారిపై ఓ వార్త చానల్‌లో వచ్చిన కథనం నేపథ్యంలో చానళ్లు, డిజిటల్ మీడియా హ్యాండిళ్లపై దర్యాప్తు కోసం రేవంత్ ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేయడంపై విమర్శలు గుప్పించారు. ఈ వ్యవహారంలో సీరియల్స్‌లో మాదిరి 8 మంది పోలీసులతో సిట్ ఏర్పాటు చేశారని ధ్వజమెత్తారు.ఎప్పుడో రేవంత్ రెడ్డిపై పోస్టు పెట్టిన కావలి వెంకటేశ్‌పైనా సిట్ వేశారని మెతుకు ఆనంద్ తెలిపారు. కొడంగల్ మద్దూరుకు చెందిన వ్యక్తిని కూడా సిట్‌లో ఇరికించారని పేర్కొన్నారు. అసలు సిట్ అనే దానికి ఏమైనా విలువ ఉందా అని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. రేవంత్ భాషలో సిట్ అంటే కూర్చోవాలి.. స్టాండ్ అంటే నిలబడాలేమో అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నేత సంపత్ కుమార్ అనుచరులు మా వాళ్లను బెదిరించారని తెలిపారు. దీనిపై ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోలేదని పేర్కొన్నారు. కేటీఆర్‌పై మంత్రి కొండా సురేఖ అవాస్తవాలు ప్రచారం చేస్తే సిట్ వేశారా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి కూడా అర్ధరాత్రి బుల్లెట్ మీద పోతున్నాడని మరో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పారని గుర్తుచేశారు. కోమటిరెడ్డి వ్యాఖ్యలపై సిట్ వేయరా అని ప్రశ్నించారు. ఆ రోజు ప్రెస్‌మీట్‌లో కోమటిరెడ్డికి ఏడుపొక్కటే తక్కువైందని అన్నారు. ఇంత విషమిచ్చి చంపండని కోమటిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారని గుర్తుచేశారు. మరి ఈ మొత్తం వ్యవహారం వెనుక ఉన్న వారిపై సిట్ వేయరా అని నిలదీశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇంటి ముందు కాంట్రాక్టర్లు ధర్నా చేశారని మెతుకు ఆనంద్ గుర్తుచేశారు. బిల్లులు చెల్లించేందుకు కమిషన్లు తీసుకుంటున్నారని ఆరోపించారని తెలిపారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే కూడా కమిషన్లపై ఆరోపణలు చేశారని పేర్కొన్నారు. దానిపై కదా సిట్ వేయాల్సింది అని అన్నారు. తుపాకీ పెట్టి బెదిరించి రూ.300 కోట్లు అడిగారని మంత్రి కొండా సురేఖ కూతురు చెప్పారు.. దానిపై కదా సిట్ వేయాల్సిందని అన్నారు. ములుగు జిల్లాలో మంత్రి ఇసుక దందా చేస్తున్నట్లు పత్రికల్లో వచ్చిందని తెలిపారు. దానిపై రేవంత్ రెడ్డి ఎందుకు సిట్ వేయలేదని ప్రశ్నించారు. వికారాబాద్‌లో ఎవరిని కదిలించినా కమిషన్లే అని విమర్శించారు. పోలీసుల దగ్గర మామూళ్లు, ట్రాన్స్‌ఫర్లకు కమిషన్లు అడుగుతున్నారని తెలిపారు. మోమిన్‌పేటలో రెండేళ్లలో ముగ్గురు సీఐలు మారారని తెలిపారు.

# అర్ధరాత్రి జర్నలిస్టుల అరెస్ట్ దారుణం

రాష్ట్రంలో ఎమర్జెన్సీ తలపిస్తున్న కాంగ్రెస్ పాలన

అరెస్టులను ఖండించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్,జనవరి14 నీలగిరి వార్త**

సంక్రాంతి పండుగవేళ జర్నలిస్టులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఖండించారు. తెలంగాణలో ఈ కాంగ్రెస్ పాలన అనుక్షణం ఎమర్జెన్సీని గుర్తుచేస్తోందని విమర్శించారు. తెలంగాణ డీజీపీ జర్నలిస్టులను నేరస్తులలా ట్రీట్ చేయడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. మీరు ముందుగా వారికి నోటీసులు జారీచేసి విచారణకు పిలువాల్సిందని కేటీఆర్ అన్నారు. రాత్రిపూట జర్నలిస్టుల ఇళ్లపై దాడిచేసి సబబు కాదని తప్పుపట్టారు. అరెస్ట్ చేసిన జర్నలిస్టులను తక్షణమే విడుదల చేయాలని తాను డిమాండ్ చేస్తున్నానన్నారు. వారిపై ఏమీ నాన్‌బెయిలబుల్ సెక్షన్‌ల కింద కేసులు నమోదు కాలేదని, అలాంటప్పుడు తెలంగాణ పోలీసులు జర్నలిస్టులను, వారి కుటుంబాలను ఎందుకు అర్ధరాత్రి అరెస్టులతో భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ప్రశ్నించారు.జర్నలిస్టులను వెంటనే విడుదల చేసి వారి విషయంలో చట్టపరంగా నడుచుకోవాలని తాను డీజీపీని కోరుతున్నానని కేటీఆర్ చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి, ఆ పార్టీకి నీచ నాయకత్వానికి అనుగుణంగా మురికి రాజకీయాలు చేయవద్దని ఆయన సూచించారు. అసలు ఈ విషయాన్ని లీక్ చేసింది ఎవరు..? మిస్టర్ 30 పర్సెంట్ సపోర్టు లేకుండా ప్రభుత్వ అనుకూల టీవీ ఛానెల్ ఈ అంశాన్ని ప్రసారం చేసిందని మీరు భావిస్తున్నారా..? అని ప్రశ్నించారు.

# జిల్లాలను మారిస్తే తీవ్ర పరిణామాలు

మాజీ స్పీకర్ మధుసూధనాచారి హెచ్చరిక

**హనుమకొండ,జనవరి14 నీలగిరి వార్త**

రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన ప్రజాపాలన కాదు ప్రతీకార పాలన కొనసాగిస్తుందని శాసన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి ధ్వజమెత్తారు. బుధవారం హనుమకొండలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేయడం రేవంత్ రెడ్డి జేజమ్మ తరం కూడా కాదన్నారు. కేసీఆర్ పాలనా సౌలభ్యం కోసం జిల్లాల విభజనను చేశారని, జిల్లాలను మార్చే దుర్మార్గానికి ఒడిగడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. చేతనైతే ఇచ్చిన హామీ ప్రకారం సాగు సాయాన్ని పెంచి అందించాలని, ఏదో ఒక సాకుతో జిల్లాలలో మార్పులు జరిగితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. భూపాలపల్లి జిల్లాలో మార్పులు జరుగుతే తీవ్రమైన పరిస్థితులు ఏర్పడతాయని ఆయన హెచ్చరించారు. తెలంగాణ ఆత్మగౌరవం, ప్రజల కోసం పోరాడే పార్టీ బీఆర్ ఎస్ పార్టీ అని గుర్తుచేశారు. గతానికి అదనంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యతగల ప్రభుత్వం దానికి భిన్నంగా జిల్లాలు కుదిస్తాం, మార్చేస్తాం అనే బాధ్యతారాహిత ప్రకటనలతో గందరగోళం సృష్టించి వారి ఉపాధి అవకాశాలను దెబ్బతీయడం అత్యంత దుర్మార్గమన్నారు. సమావేశంలో ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చింతం సదానందం, కార్పొరేటర్లు సోదా కిరణ్, నాయకులు ఇమ్మడి రాజు, శోభన్, సల్వాజీ రవీందర్ రావు, పానుగంటి శ్రీధర్, ఎండీ గౌస్‌ఖాన్, ఏలిషా, సౌరం రఘు, సంపతి రఘు, ఎస్కే మహిమూద్, తక్కళ్లపల్లి వినీల్ రావు, ఇమ్మడి స్నేహిత్, జేకే పాల్గొన్నారు.

# మహిళా ఐఎఎస్‌పై అసత్య కథనాలు

అందుకే చట్టప్రకారం విలేకర్ల అరెస్ట్

విచారణకు రమ్మంటే పారిపోతే ఎలా

అందుకే ఇద్దరిని అరెస్ట్ చేశాం..వివరాలు త్వరలో వెల్లడిస్తాం

మీడియాతో నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్

**హైదరాబాద్,జనవరి14 నీలగిరి వార్త**

ఒక మహిళా ఐఏఎస్ అధికారిపై వ్యక్తిగత విమర్శలు చేసిన వ్యవహారంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. ఈ కేసులో మీడియా ప్రతినిధుల అరెస్టుపై సీపీ స్పందించారు. మీడియా ప్రతినిధులు విచారణకు సహకరించాలన్నారు. నిందితులు ఎక్కడున్నా పట్టుకొస్తాం. ఓ టీవీ ఛానెల్ సీఈవో ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. పిలిస్తే.. విచారణకు రావాలి కదా అంటూ.. రిపోర్టర్లు ఎందుకు పారిపోతున్నారని అన్నారు.అప్పటికప్పుడు ఫ్లైట్ టికెట్లు బుక్ చేసుకుని బ్యాంకాక్ పారిపోయేందుకు ప్రయత్నిస్తేనే అదుపులోకి తీసుకున్నాం. మరో రిపోర్టర్ విచారణకు వస్తానని చెప్పి సెల్ ఫోన్ స్విచ్ఛాఫ్ చేసుకున్నారు. అందుకే వారిని అరెస్ట్ చేసి విచారిస్తున్నాం.త్వరలోనే అన్ని వివరాలు వెల్లడిస్తాం అంతా చట్ట ప్రకారమే చేస్తాం. చట్టం తనపని తాను చేసుకుపోతుందని సజ్జన్నార్ అన్నారు. ప్రజా జీవితంలో విమర్శలు సహజం. విమర్శలు సహేతుకంగా ఉండాలి. ఎలాంటి ఆధారాలు లేకుండా మహిళా అధికారిపై వ్యక్తిగత విమర్శలు చేయడం క్రూరత్వమే అవుతుందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో విజయాలు సాధిస్తున్నారు. మహిళా అధికారులపై అసత్య కథనాలు ప్రసారమైతే వాళ్లు సమాజంలో ఎలా పనిచేయగలుగుతారని నిలదీసారు. మహిళా అధికారులను కించపరుస్తూ వార్తలు ఎలా రాస్తారు. అందరూ ఆత్మ విమర్శ చేసుకోవాలి.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో అంబరాన్ని అంటిన భోగి సంక్రాంతి సంబరాలు





-జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఆధ్వర్యంలో 'కైట్ ఫ్లయింగ్ ఫెస్టివల్' ఘనంగా నిర్వహణ

-భోగి మంటలు, రంగురంగుల పతంగుల సందడితో ఉత్సాహంగా గడిపిన పోలీస్ కుటుంబాలు.

-అధికారులు, సిబ్బంది, కుటుంబ సభ్యులతో కలిసి పతంగులు ఎగురవేసిన జిల్లా ఎస్పీ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

భోగి, సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయ మైదానంలో పండుగ వాతావరణం నెలకొంది. జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఆధ్వర్యంలో "కైట్ ఫ్లయింగ్ ఫెస్టివల్" (పతంగుల పండుగ) ను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా ఎస్పీ తమ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని సందడి చేశారు.కార్యక్రమం ప్రారంభంలో జిల్లా ఎస్పీ సంప్రదాయ బద్ధంగా భోగి మంటను వెలిగించి, జిల్లా ప్రజలకు, పోలీస్ సిబ్బందికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మైదానంలో ఏర్పాటు చేసిన పతంగుల పండుగలో జిల్లా అడిషనల్ ఎస్పీ, కామారెడ్డి ఏఎస్పీ, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది తమ కుటుంబ సభ్యులతో కలిసి పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అందరూ కలిసి రంగురంగుల పతంగులను ఎగురవేస్తూ ఆనందోత్సాహాల మధ్య సంక్రాంతి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబ మని, ఇలాంటి వేడుకలు పోలీస్ కుటుంబాల మధ్య ఐక్యతను, పరస్పర స్నేహాన్ని మరింత బలోపేతం చేస్తాయని అన్నారు. నిరంతరం విధుల్లో నిమగ్నమయ్యే పోలీస్ సిబ్బందికి ఈ తరహా కార్యక్రమాలు మానసిక ఉల్లాసాన్ని, కొత్త ఉత్సాహాన్ని అందిస్తాయని పేర్కొన్నారు.అదేవిధంగా పతంగులు ఎగురవేసే సమయంలో చైనీస్ మాంజా లేదా నైలాన్ మాంజా వాడకూడదని స్పష్టం చేశారు. అవి పక్షులకు మాత్రమే కాకుండా, వాహనదారుల ప్రాణాలకు కూడా తీవ్రమైన ముప్పుగా మారతాయని హెచ్చరించారు. ప్రజలంతా కేవలం కాటన్ థ్రెడ్ (నూలు దారం) మాత్రమే ఉపయోగించాలని విజ్ఞప్తి చేశారు.పండుగలు ఆనందాన్ని పంచాలి గానీ విషాదాన్ని మిగల్చకూడదని, సంప్రదాయాలను గౌరవిస్తూ భద్రతా నియమాలను పాటించాలన్నారు. ప్రతి కుటుంబం సురక్షితంగా, ఆనందంగా ఉండాలన్నదే పోలీస్ శాఖ సంకల్పమని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె. నరసింహ రెడ్డి, కామారెడ్డి ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, ఆర్ఐలు సంతోష్ కుమార్, కృష్ణ, ఆర్ఎస్ఐలు, జిల్లా పోలీస్ సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి మారుపేరు కాంగ్రెస్ పార్టీ - మహమ్మద్ అలీ షబ్బీర్

కామారెడ్డి: పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన....

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



ప్రజల సంక్షేమం,ప్రాంత అభివృద్ధియే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోంది అని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ స్పష్టం చేశారు. కామారెడ్డి పట్టణంలోని 6వ వార్డు పరిధిలో గల షబ్బీర్ అలీ కాలనీలో ఆయన విస్తృతంగా పర్యటించి.సుమారు 35 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి అభివృద్ధి పనులను ప్రారంభించారు.కాలనీ రూపురేఖలు మార్చేలా అభివృద్ధి పనులు ఈ పర్యటనలో భాగంగా షబ్బీర్ అలీ కాలనీవాసుల కష్టాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. తక్షణమే సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుడుతూ సీసీ రోడ్లు 25 లక్షల రూపాయల నిధులతో కాలనీలో నూతన సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన.డ్రైనేజీ పనులకు10 లక్షల రూపాయలతో మురుగునీటి కాలువల నిర్మాణ పనులు ప్రారంభం.కాలనీలో నెలకొన్న విద్యుత్ సమస్యను పరిష్కరించేందుకు కొత్త విద్యుత్ స్తంభాలు మరియు వీధి దీపాలను మంజూరు చేశారు. తాగునీటి వసతి: ప్రజల దాహార్తిని తీర్చేందుకు తన సొంత నిధులతో రెండు బోర్లను ఏర్పాటు చేయడంతో పాటు, గోదావరి జలాల పైప్‌లైన్ పనులను మంజూరు చేయించారు.ఇందిరమ్మ ఇండ్లు మరియు పట్టాల పంపిణీపై హామీ అక్రమంగా ఆక్రమించుకొని పేదలకు కిరాయిలకు ఇచ్చుకున్న వారి పట్టాలను రద్దు చేస్తాం గతంలో తాను మంత్రిగా ఉన్న సమయంలో 20 ఎకరాల్లో ఈ షబ్బీర్ అలీ కాలనీని ఏర్పాటు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. రాష్ట్రంలో తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన నేపథ్యంలో, ఈ కాలనీపై ప్రత్యేక దృష్టి సారించాం.అర్హులైన ప్రతి ఒక్కరికీ పట్టాలు అందజేయడంతో పాటు, ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇళ్లను మంజూరు చేస్తాం" అని ఆయన ప్రకటించారు.షబ్బీర్ అలీ శంకుస్థాపన అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.అధికారం ఉన్నా లేకపోయినా నా ప్రాణం ఉన్నంత వరకు కామారెడ్డి ప్రజల సేవలోనే ఉంటాను.గత పాలకులు కాలనీల అభివృద్ధిని విస్మరించారు, కానీ ఇప్పుడు మన ప్రభుత్వం వచ్చింది. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందడమే మా లక్ష్యం.అభివృద్ధి అంటే కేవలం మాటలు కాదు,చేతల్లో చూపిస్తాం.ఈ కాలనీని ఒక మోడల్ కాలనీగా తీర్చిదిద్దుతాను.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, వార్డు కౌన్సిలర్లు మరియు పెద్ద సంఖ్యలో కాలనీ ప్రజలు పాల్గొని షబ్బీర్ అలీ కి ఘనస్వాగతం పలికారు.తమ సమస్యలను సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు చేసినందుకు కాలనీవాసులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

# ముస్తాబైన రాంపురం శ్రీ రామలింగేశ్వర స్వామి మహా రథోత్సవం





- రాంపురం రెడ్డి సోదరుల ఆధ్వర్యంలో పూర్తి ఏర్పాట్లు...

**మంత్రాలయం, జనవరి 14 నీలగిరి వార్త**

మంత్రాలయం మండల పరిధిలో గల రాంపురం గ్రామం లోని తుంగభద్ర నది తీరంలో వెలసిన శ్రీ రామలింగేశ్వర స్వామి మహా రథోత్సవ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు సిద్ధమయ్యాయనీ వైస్సార్సీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ సభ్యులు వై. సీతారామిరెడ్డి, ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి , వైస్సార్సీపీ నేత లు వై.ప్రదిప్ రెడ్డి, వై.ధరణి రెడ్డి నేతృత్వంలో జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని 16 వ తేది న శుక్రవారం జరిగే మహా రథోత్సవం కు సంబంధించి అన్ని ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి అయ్యాయనీ ఈ ఉత్సవాల్లో పాల్గొనేందుకు జిల్లాలోని ఎమ్మెల్యేలతో పాటు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యే లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, ఆలయ చరిత్ర ఆనాడు శ్రీరాముడు అరణ్యవాసం చేస్తూ తుంగభద్ర నది తీరంలో పర్యటించారు ప్రాంతకాల పూజ నిమిత్తం సైకత లింగాన్ని పూజలు గావించారు. శ్రీ రాముడిచే ప్రతిష్టం చబడిన లింగమే శ్రీ రామలింగేశ్వరుడిగా అవతరించాడని ప్రతి ఏటా కనుమ రోజున రామలింగేశ్వరుడి జాతర, మహా రథోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని వారు తెలియజేశారు. ఈ మహా రథోత్సవ కార్యక్రమానికి

అందరూ ఆహ్వానితులేశ్రీ రామలింగేశ్వర స్వామి మా ఊరి దైవం. జాతర మహోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేశాం.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నాం. రథయాత్రను పురస్కరించుకుని ఆలయానికి రంగులద్దీ, విద్యుత్ దీపాలతో అలంకరణ చేశాం. ఉత్సవానికి అందరూ ఆహ్వానితులే. వేడుకలకు హాజరైన వారికి ప్రత్యేక భోజన వసతి ఏర్పాట్లు చేయడం జరుగుతుందనీ కావున ప్రతి ఒక్కరూ తరలివచ్చి శ్రీ రామలింగేశ్వర స్వామి రథ మహోత్సవాన్ని వేడుకలను విజయవంతం చేయాలని రాంపురం రెడ్డి సోదరులు, వారి కుటుంబ సభ్యులు తెలియజేశారు.

# హాస్యం చుట్టూ తిరిగిన కథ అనగనగా ఒకరాజు

## సంక్రాంతికి నవ్వులు పండించిన నవీన్ పొలిశెట్టి

నేటి యువ కథానాయకుల్లో వినోదానికి కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తున్నారు నవీన్ పొలిశెట్టి. ఈ సంక్రాంతికి అలాంటి వినోదాన్ని పంచడానికి 'అనగనగా ఒకరాజుఅంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చారు. గౌరవపురం జమీందార్ గోపరాజు మనవడే రాజు (నవీన్ పొలిశెట్టి). వారసత్వంగా జమీందార్ మనవడు అనే పేరు తప్ప, తాత సంపాదించిన ఆస్తులేమీ మిగలకపోవడంతో ఆర్థిక కష్టాలతో సతమతమవుతూ, పగటి కలలు కంటూ గడుపుతుంటాడు. బాగా డబ్బున్న కుటుంబానికి చెందిన అమ్మాయిని పెళ్లి చేసుకుంటే జీవితంలో స్థిరపడిపోవచ్చనే నిర్ణయానికొస్తాడు. చారులత (మీనాక్షి చౌదరి)ని చూశాక ఆమే తన రాణి అయితే కష్టాలన్నీ గట్టెక్కేయొచ్చని భావించి, ఆమె మనసుని గెలచుకోవాలని రంగంలోకి దిగుతాడు. మరి చారులత మనసుని ఎలా గెలిచాడు?ఆమె జీవితంలోకి వచ్చాక రాజు కష్టాలు తొలగిపోయాయా? రాజు రాజకీయాల్లోకి అడుగు పెట్టాల్సిన అవసరం ఎందుకొచ్చింది? తదితర విషయాల్ని తెరపై హృద్యంగా చిత్రీకరించారు. తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమైన ఒక పల్లెటూరి కథ ఇది. కథ, కథనం, పాత్రలు... ఇలా ప్రతిదీ ఇదివరకటి సినిమాల్లో చూసిన అనుభూతినే కలిగిస్తాయి. అయినా సరే, రాజు పాత్ర చేసే హంగామా నవ్విస్తుంది. కథానాయకుడు నవీన్ పొలిశెట్టి తన మార్క్ టైమింగ్‌ని ప్రదర్శిస్తూ, వన్ మేన్ షోలా సినిమాని ముందుకు నడిపించాడు. సంభాషణలు ఈ సినిమాకి ప్రధానబలం. తన దగ్గరికి సాయం కోసం వచ్చే జనాల కష్టాల్ని వింటూ రాజు పడే అగచాట్లతో సినిమా ముందుకు సాగుతుంది. ఆ సన్నివేశాలన్నీ సాదాసీదాగా అనిపిస్తాయి. పెళ్లిలో శపథం, డబ్బున్న అమ్మాయిల కోసం రాజు చేసే ప్రయత్నాలు, ఆపరేషన్ చారులత ఎపిసోడ్స్ మొదలయ్యాకే అసలు సినిమా మొదలవుతుంది. భీమవరం బాల్మ, రాజుగారి పెళ్లిరో పాటలు సినిమాకి మరింత ఊపుని తీసుకొస్తాయి. ఆ రెండు పాటల చిత్రీకరణ కూడా ఆకట్టుకుంటుంది. చారులత మనసుని గెలిచేందుకు రాజు తన గ్యాంగ్‌తో కలిసి చేసే విన్యాసాలు బాగా నవ్విస్తాయి. విరామ సన్నివేశాలకు ముందు కథలో మలుపు ఆకట్టుకుంటుంది. ద్వితీయార్ధంలో కథ పూర్తిగా ఓ కొత్త మలుపుని తీసుకుంటూ, గ్రామ రాజకీయాల నేపథ్యాన్ని ఆవిష్కరిస్తుంది. ప్రథమార్ధంలో రాజు డబ్బు కోసం పెద్దింటి అమ్మాయిని పెళ్లి చేసుకోవాలని నిర్ణయించినట్టే, ద్వితీయార్ధం కథలోనూ రాజు ఓ ఎత్తుగడ వేస్తాడు. అదే ఈ సినిమాకి కీలకం. ఎన్నికల ప్రచారం, ఊరి జనాన్ని నమ్మించేందుకు కథానాయకుడు పడే అగచాట్ల నేపథ్యం బాగా నవ్విస్తుంది. హీరో స్నేహితులు ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ, అది చూసి ఊరి జనాల ప్రతిస్పందన ఇలా సందర్భోచితంగా మంచి హాస్యం పండుతుంది. సోషల్ మీడియా క్యాంపెయిన్, ఎన్నికల హంగామా సాధారణంగానే అనిపించినా, పతాక సన్నివేశాల్లో భావోద్వేగాలు ఆకట్టుకుంటాయి. భార్యాభర్తల మధ్య సంభాషణలు ఒకింత సెంటిమెంట్‌ని పండిస్తాయి. కథ, కథనాల విషయంలో అంచనాలేమీ పెట్టుకోకుండా, సరదాగా కాలక్షేపాన్ని ఆశించి వెళ్లిన ప్రేక్షకులకు తప్పకుండా సంతృప్తినిస్తుందీ చిత్రం. నవీన్ పొలిశెట్టి వన్ మేన్ షోలా ఉంటుంది ఈ సినిమా. ప్రతీ సన్నివేశంలోనూ తెరపై కనిపిస్తూ, నాన్ స్టాప్‌గా సంభాషణలు చెబుతూ అల్లరి చేస్తుంటాడు. చారులత పాత్రలో మీనాక్షి చౌదరి ఆకట్టుకుంటుంది. ఆమెకి ఇందులో ప్రాధాన్యమున్న పాత్రే దక్కింది. ముఖ్యంగా ద్వితీయార్ధంలో ఎక్కువ సన్నివేశాల్లో కనిపించింది. హీరో గ్యాంగ్‌లో కనిపించే చమ్మక్ చంద్ర, మహేశ్, బుల్లిరాజుగా సుపరిచితమైన మాస్టర్ రేవంత్ అక్కడక్కడా నవ్వించారు. రావు రమేశ్ పాత్ర ఆకట్టుకుంటుంది. ప్రథమార్ధంలో ఓ కొత్త చిట్టి కనిపించి ప్రేక్షకుల్ని సర్‌ప్రైజ్ చేసింది. మిక్కీ జె.మేయర్ పాటలు, నేపథ్య సంగీతంతో సినిమాపై గట్టి ప్రభావమే చూపించారు. కథ, కథనాల కంటే సంభాషణల రచనే ఈ సినిమాకి ప్రధానబలం. బలమైన కథ లేదనే విషయం బయట పడకుండా, హాస్యం పండించేందుకు రచయితలు ప్రయత్నించారు.




Cinema Madness




## మన శంకరవరప్రసాద్ కలెక్షన్ల దూకుడు

### రెండ్రోజులకే వందకోట్ల క్లబ్‌లో చేరిక కేక్ కట్ చేసి ఆనందం పంచుకున్న దర్శకుడు

ఈ పండగకు అగ్ర హీరో చిరంజీవి శంకరవరప్రసాద్‌గా సందడి చేస్తూ విజయాన్ని సొంతం చేసుకున్నారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఆయన నటించిన 'మన శంకరవరప్రసాద్ గారు' జనవరి 12న ప్రేక్షకుల ముందుకువచ్చి ఫ్యామిలీ ఆడియన్స్‌ను అలరిస్తోంది. మొదటిరోజు రూ.84 కోట్లు వసూలు చేసిన ఈ సినిమా రెండో రోజూ కూడా బాక్సాఫీస్ వద్ద దూకుడు కొనసాగించింది. తాజాగా దీని రెండు రోజుల కలెక్షన్లను నిర్మాణసంస్థ అధికారికంగా ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా 48 గంటల్లో రూ.120 కోట్లు వసూలు చేసినట్లు తెలుపుతూ పోస్టర్ విడుదల చేసింది. ఈ సినిమా వంద కోట్లు దాటడంపై అనిల్ రావిపూడి ఆనందం వ్యక్తంచేశారు. వరుసగా రూ.100 కోట్ల క్లబ్‌లో చేరిన తన ఆరో చిత్రమిదని పేర్కొన్నారు. అసలు సంక్రాంతి ఇప్పటినుంచి మొదలవుతుందని అందరూ ఈ చిత్రాన్ని థియేటర్‌లో చూసి ఆనందించాలని కోరారు. తనకు ఇంతకుమించిన సంక్రాంతి గిఫ్ట్ మరొకటి ఉండదన్నారు. ఇక ప్రముఖ టికెట్ బుకింగ్ ప్లాట్‌ఫామ్ బుక్‌మై షోలో గంటకు 24 వేల టికెట్స్ అమ్ముడవుతున్నాయని నిర్మాణ సంస్థ పేర్కొంది. ఈ పండగకు బ్లాక్‌బస్టర్ హిట్ సొంతం చేసుకున్న చిత్రమిదని ప్రపంచవ్యాప్తంగా మంచి ఆదరణ లభిస్తుందన్నారు. 'మన శంకరవరప్రసాద్ గారు' విజయం సాధించడంతో చిత్రబృందం తాజాగా సక్సెస్ మీట్ నిర్వహించింది. 25 రోజుల్లో స్క్రిప్ట్ పూర్తి చేసినట్లు అనిల్‌రావిపూడి తెలిపారు. ఛాలెంజ్‌గా తీసుకుని సినిమాను పూర్తి చేసినట్లు చెప్పారు. ఇక తన అంచనా ప్రకారం ఈ చిత్రానికి రూ.400 నుంచి 500 కోట్లు వస్తాయని నిర్మాత సాహు గారపాటి తెలిపారు. చిరంజీవి సరసన నయనతార నటించిన ఈ సినిమాలో వెంకటేశ్ అతిథి పాత్రలో సందడి చేశారు. 12న ప్రేక్షకుల ముందుకు వచ్చి విజయాన్ని అందుకుంది. దీంతో చిత్రబృందం తాజాగా సెలబ్రేషన్స్ చేసుకుంది. దర్శకనిర్మాతలతో పాటు చిరంజీవి, వెంకటేశ్, రామ్ చరణ్ ఆ సెలబ్రేషన్స్‌లో పాల్గొని కేక్ కట్ సందడి చేశారు.



## నేనెందుకు క్షమాపణలు చెప్పాలి : మైలకా అరోరా



ఐటమ్ సాంగ్స్‌తోనే ప్రత్యేక క్రేజ్ సొంతం చేసుకున్నారు నటి మలైకా అరోరా. ఆమె చేసిన కొన్ని పాటలు సినిమాకే హైలైట్‌గా నిలిచాయి. గతేడాది కూడా రెండు పాటల్లో మలైకా మెరిశారు. కొందరు ఆమెను ఈ విషయంలో ట్రోల్ చేయగా.. తాజాగా ఆమె స్పందించారు. ఆ పాటల వల్ల తనకు శక్తి వస్తుందని తెలిపారు. తాను చేసిన ఐటమ్ సాంగ్స్ విషయంలో ఎవరికీ క్షమాపణలు చెప్పాల్సిన అవసరం లేదన్నారు.'నేను డ్యాన్స్ చేయడం ఎందుకు తగ్గించాలి. ఆ విషయంలో క్షమాపణలు ఎందుకు చెప్పాలి. ట్రోల్స్ ఎప్పుడూ వస్తూనే ఉంటాయి. డ్యాన్స్ చేయడం గొప్ప విషయం. అదో కళ. నిజమైన గౌరవంతో దాన్ని ఆస్వాదించాలి. 52 ఏళ్ల వయసులో నేను ఇలాంటి పాటల్లో హుషారుగా డ్యాన్స్ చేయగలుగుతున్నానంటే అది నా అదృష్టం. నేను సరైన మార్గంలోనే ప్రయాణిస్తున్నాను. ఇలాంటి పాటలతో అలరించడం నాకు చాలా శక్తినిస్తుంది. నన్ను చూసి మరికొందరు మహిళలు ఇలా హుషారుగా ఉంటే నాకు దానికి మించిన ఆనందం మరొకటి ఉండదు' అని మలైకా అన్నారు. 'ఛల్ ఛయ్య ఛయ్య ఛయ్య'.. 'మున్నీ బద్నామ్ హుయీ'.. నుంచి 'అనార్కలీ డిస్కో చాలి' వరకూ ఎన్నో పాటల్లో మలైకా తన కిర్రాక్ డ్యాన్స్‌తో అభిమానులను అలరించారు. గతేడాది కూడా హనీ సింగ్‌తో కలిసి 'చిల్‌గమ్', ఆదిత్య సర్పోదర్ దర్శకత్వంలో వచ్చిన 'థామా'లో రష్మికతో కలిసి పాయిజన్ బేబీతో ఆకట్టుకున్నారు.

